వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 31, జనవరి 2024 — 16 పేజీలు

గాంధీజి చూపిన మార్గం అనుసరణీయం

16లో...

జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మగాంధీజి చూపిన మార్గం అనుసరణీయం అని నేటి యువత ఆ మార్గంలో నడువాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. గాంధీజి వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన

జాతర పనులల్లో... వేగం పెంచాలి

వివరాలు 2లో..

- దేవాదాయ శాఖ పనులు ఆలస్యంపై కలెక్టర్ ఆగ్రహం
- గద్దెల ప్రాంగణంలో చేపట్టిన పనులను వేగం పెంచాలి
- విధించిన గడువులోగా పనులు పూర్తి చేయాలి
- భక్తుల రద్దీ పెరిగితే పనులకు ఆటంకం కలుగుతుంది
- ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు

మేడారం, ప్రభాతవార్త :

మహాజాతర సమీపిస్తున్నందున లక్షలాది మంది భక్తులు ముందస్తు గానే తరలి వస్తున్నారని అందుకోసం సౌకర్యాల పనులపై వేగం పెంచాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మేడారంలోని గద్దెల చుట్టూ చేపట్టిన పనులను పరిశీలించారు. మూడు రోజులుగా జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. గద్దెల చుట్టూ సాలహారంకు రంగులు వేయడం, సారలమ్మ గేటు ముందు నిర్మించే భవనం ఇంకా పునాదులే

మాదక ద్రవ్యాల నిర్మూలనకు.... పకడ్బందీ చర్యలు

వివరాలు 16లో..

జిల్లా అదనపు కలెక్టర్ కే.వెంకటేశ్వర్లు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

మాదకద్రవ్యాల నిర్మూలనకు పకడ్బందీ కార్యచరణ రూపొందించి అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కే.వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలన అంశంపై అదనపు కలెక్టర్ మంగళవారం సంబంధిత అధికారులతో తన ఛాంబర్‌లో ఎన్‌సిఓఆర్‌డి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో డ్రగ్స్ వ్యతిరేఖంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మాదక ద్రవ్యాల వ్యసనం ఉన్న వారిని గుర్తించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాలైన గంజాయి వాడేవారు ప్రతి గ్రామంలో ఉన్నా రని, వారి ద్వారా సరఫరా చేసే వారిపట్ల గుర్తించి కఠినంగా వ్యవహరించాలని, ఎక్సైజ్, పోలీస్ శాఖలు ప్రణాళికాబద్ధంగా

మరో ఛాన్స్

2లో..

రేషన్‌కార్డు ఈ-కేవైసీకి గడువు పెంపు

మరో నెల రోజులు అవకాశం

ఇప్పటి వరకు 71 శాతం మంది నమోదు

వరంగల్, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ఆహార భద్రత కార్డుల లబ్ధిదారులు ఎలక్ట్రానిక్ నో యూవర్ కస్టమర్(ఈ-కేవైసీ) చేసుకోవడానికి ఫిబ్రవరి నెలఖారు వరకు గడువు పెంచింది. ఇప్పటి వరకు జిల్లాలో 5,65,229 మంది ఈ-కేవైసీ పూర్తి చేసు కున్నారు. పౌరసరఫరాల శాఖాధి కారులు లెక్కలు చూస్తే జిల్లాలో 71 శాతం ఈ-కేవైసీ పూర్తయింది. జనవరి 31 వరకు గడువు ఉండగా, చాలా మంది కేవైసీ చేసుకోక పోవడంతో ప్రభుత్వం మరోసారి గడువు పెంచింది.

పారదర్శకత కోసం..

రేషన్‌కార్డు లబ్ధిదారుల పారదర్శకత కోసం ప్రభుత్వం ఈ-కేవైసీ ప్రవేశపెట్టింది. మరణించిన వారు పేర్లు తొలగించి ప్రస్తుతం ఉన్న లబ్ధిదారుల సంఖ్యను తెలుసుకొనేందుకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. చాలా సార్లు గడువు పొడిగించినా ఇప్పటి వరకు ఈ-కేవైసీ చేసుకోని వారి సంఖ్య ఎక్కువగానే ఉంది.

అక్రమాలను అరికట్టేందుకు...

జిల్లాలో చాలా చోట్ల రేషన్‌కార్డుల్లో చనిపోయినవారి పేర్లు, వివాహం జరిగి అత్తగారి ఇంటికి వెళ్లిన యువతుల పేర్లు అలాగే ఉండిపోయాయి. కార్డులో వారు పేర్లు తొలగించాల్సి ఉండగా, అలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో కార్డులో ఉన్న వారి పేర్లతో ప్రతినెలా రేషన్ బియ్యం తీసుకుంటున్నారు. ఇలాంటి వాటిని అరికట్టేందుకే ప్రభుత్వం ఈ-కేవైసీ నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా అసలైన లబ్ధిదారుల పేర్లు మాత్రమే ఉండేవీలుంది.

అందరూ వేలిముద్ర వేయాలి..

రేషన్‌కార్డులో పేరున్న లబ్ధిదారులందరూ తప్పకుండా రేషన్‌షాపునకు వెళ్లి ఈ-పాస్ యంత్రంలో వేలిముద్ర వేయాలి. వేలిముద్ర వేయగానే ఆధార్ నంబర్ ఎంటర్ చేయగానే ప్రక్రియ పూర్తవుతుంది. ఫిబ్రవరి 28 వరకు దీనిని పూర్తి చేసుకోవాలి. ఇలా చేసుకోకపోతే

ఈవీఎం, వీవీప్యాట్‌లపై విస్తృతప్రచారం.... కల్పించాలి

వివరాలు 8లో..

-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

కలెక్టరేట్ (మట్టేవాడ), ప్రభాతవార్త :

జిల్లా వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వీవీ ప్యాట్‌ల వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఈవీఎం, వీవీ ప్యాట్ అవగాహన కేంద్రాన్ని కలెక్టర్

కల్తీ మద్యం మేడారానికి... సిద్ధం?

2లో..

నిద్రపోతున్న నిఘా వ్యవస్థ పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

ములుగు, ప్రభాతవార్త :

కల్తీ మద్యం తయారు చేసి కోట్లకు పడగలెత్తాలని కొంత మంది వైన్ షాపు యజమానులు దిగజారుతున్నారు. ఇప్పటికే కొందరు వైన్ షాపుల

మరో ఛాన్స్

మొదటి పేజి తరువాయి

చేసుకోకపోతే రేషన్ కోటాలో కోత విధించే అవకాశం ఉంటుంది,

గడువు పెంచిన ప్రభుత్వం

రేషన్ దుకాణాణంలో ఈ-కేవైసీ చేయించు కునేందుకు వచ్చే నెల 28వ తేదీ వరకు ప్రభుత్వం గడువు పెంచింది. మొదట గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం ప్రకటించింది. పలుసార్లు గడువు పొడిగిస్తూ.. జనవరి 31 వరకు తుది గడువుగా నిర్ణ యించింది. అయినా చాలా మంది ఆసక్తి చూపించడం లేదు. జిల్లాలో ఇంకా దాదాపు 19 శాతం మంది రేషన్‌దుకాణాలకు

ఈ నెల 29 వరకు మండలాల వారీగా వివరాలు

మండలం	కార్డులు	లబ్ధిదారులు	ఈ-కేవైసీ పూర్తి	శాతం
వర్ధన్నపేట	7654	27400	30579	76.00
సంగెం	8009	28877	32875	76.06
రాయపర్తి	8944	26790	35489	68.37
పర్వతగిరి	7578	26790	32275	73.41
చెన్నారావుపేట	7588	25168	27215	73.34
దుగ్గొండి	8271	26959	30069	73.59
గీసుగొండ	9925	33841	39734	76.91
ఖానాపూర్	5227	19155	21236	70.05
నల్లబెల్లి	6046	21717	25272	73.49
నర్సంపేట	11786	41813	48679	68.37
నెక్కొండ	7994	27532	33675	70.06
ఖిలావరంగల్	21700	80343	103301	71.80
మొత్తం	133676	476895	565229	71.73

వెళ్లి వేలి ముద్ర వేయలేదు. రేషన్‌డీలర్లు ప్రచారం చేస్తున్నా లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. వచ్చే నెల 28 వరకు గడువు పొడిగించింది. తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని అధికారులు చెబుతున్నారు.

ఈ-కేవైసీ చేసుకోవాలి : శివప్రసాద్‌రెడ్డి.

వరంగల్ పౌరసరఫరాధికారి

వరంగల్ జిల్లాలో ఇప్పటి వరకు 71 శాతం మంది ఈ-కేవైసీ చేసుకున్నారు. మిగత వారు ఫిబ్రవరి 28 వ తేదీ వరకు చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని సద్వినియెగం చేసు కోవాలి

జాతర పనులలో వేగం పెంచాలి

మొదటి పేజి తరువాయి

ఉందని, ఇంకెప్పుడూ పూర్తి చేస్తారని ప్రశ్నించారు. వీఐపీ గేటు పక్కన గల పూజార్లు పూజా మందిర భవనం పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా గద్దెల వెనుక భాగంలో చేపట్టిన మీడియా పాయింట్ భవనం పనులను పరిశీలించి దేవాదాయ శాఖ ద్వారా చేపడుతున్న పనుల ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవో రాజేందర్‌ను పిలిచి పనులలో ఆలస్యం జరుగుతుందని, ఎందుకు ఇలా చేస్తున్నారని ప్రశ్నించారు. అంతే కాకుండా దేవా దాయ శాఖ ద్వారా చేపట్టిన పనులు విధించిన గడువు లోగా పూర్తి చేయా లని చెప్తాం కదా .. ఇలా ఆలస్యం అయితే ఇబ్బంది కరంగా ఉంటుంది. ఆ విషయాన్ని ఐటిడిఏ పీవో పరిశీలిస్తారని అన్నారు. గత ఆదివారం లక్షలాది

మంది భక్తులు సందర్శించడం వలన రోడ్లన్ని కిటకిటలాడాయని, భక్తులతో జంపన్నవాగు పులకరించిపోయిందని, ఊపిరి మెసల్ని విధంగా గద్దెల ప్రాంతం ఉందని, ఈ క్రమంలో పనులు ముందస్తుగానే పూర్తి అయితే అధికారులకు సులువుగా ఉంటుందని అన్నారు. ఆమె వెంట పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గా రావు, డీపీవో వెంకయ్య, గోవిందరాజు పూజా రులు, పగిడిద్దరాజు పూజార్లు, ఎండోమెంట్ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా గాంధీ వర్ధంతి

అనంతగిరి, జనవరి 30 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మ గాంధీ వర ్ధంతిని మంగళవారం మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో రాష్ట్ర రాజకీయ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్య క్షుడు, మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర ్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ మార్గం ప్రపంచ దేశాలు, మానవాళి ఆ మార్గాన్ని పాటించినంత కలం స్వేచ్ఛా వాయువులతో బ్రతకగలుగుతామనే విషయాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించి గాంధీజి పుట్టిన రోజును అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా ప్రపంచం మొత్తం పాటిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గద్దె రామారావు, ఎం. వెంకటయ్య, ఆకారం ముత్తయ్య, వీరబోయిన సైదులు, బాలకృష్ణ, కొండలు, మాణిక్యమ్మ, మనలమద అంజయ్య, వెంకన్న, గరిడేపల్లి వెంకట్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

అనంతగిరి, జనవరి 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని పలు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మంగళ వారం ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మండల పరిధిలోని లక్కారం, శాంతినగర్, పాత గోల్‌తండా, త్రిపురవరం, అమీనాబాద్ గ్రామాల్లో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపనలు చేశారు. అదే విధంగా అమీనాబాద్ గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయ ముఖద్వారమునకు ఈ సందర్భంగా త్రిపురవరంలో పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా శాఖల అధికారులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మెగావత్ వెంకటేశ్వర్లును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త జనవరి 30:

అనుముల మండలం పంగవానికుంట గ్రామానికి చెందిన డీసీపీ మెగావత్ వెంకటేశ్వర్లునాయక్ కుమారుడు మెగావత్ చంద్రతేజ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శించారు. ఈసందర్భంగా చంద్రతేజ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అయన వెంట బీఆర్ఎస్ నాయకులు కేతావత్ బిక్షనాక్, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు తదితరులు ఉన్నారు.

సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

హాలియా, ప్రభాతవార్త జనవరి 30:

శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతికి సంబంధించిన నూతన ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డికి గిరిజన సంఘం నాయకులు రమావత్ నాగేంద్రనాయక్, రమావత్ సర్దార్‌నాయక్‌లు మంగళవారం వినతి పత్రం అందజేశారు. గతంలో ఉన్నటువంటి అఖల భారత బంజారా సేవా సంఘం బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘంగా పని చేస్తూ ఉత్సవ జయంతి జరుపుకోవడం జరిగిందని, సంఘంలో ఉన్నటువంటి సభ్యులలో దాదాపు అందరూ బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వారే ఉన్నారన్నారు. కావున ఈసంఘాన్ని ఎట్టి పరిస్థితుల్లో మరలా అవకాశం కల్పించకుండా ఉత్సవ కమిటీకి చైర్మన్‌గా ఉన్న తమరు నియోజకవర్గంలో ఉన్న గిరిజన ప్రజా సంఘాల సమక్షంలో ఫిబ్రవరి మాసంలో జరిగే 285వ జయంతికి నూతన ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసి ఉత్సవాలు జరిగే విధంగా చూడాలని వినతి పత్రంలో కోరారు.

జర్నలిస్టును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

నడికూడ,ప్రభాతవార్త:

పరకాల పట్టణంలో సీనియర్ జర్నలిస్టు నేరెళ్ళ పరుశురామ్ ఇల్లు దగ్గం కాగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంగళవారం పరిశీ లించారు. అనంతరం ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసు కున్నారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిదులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కల్తీ మద్యం మేడారానికి సిద్ధం ?

మొదటి పేజి తరువాయి

షాపుల నిర్వాహకులు కల్తీ మద్యం తయారీకి సిద్ధమవుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతుంది. నియంత్రించాల్సిన ప్రత్యేక నిఘా వ్యవస్త నిద్రపోతుండగా, అరికట్టాల్సిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మండల వ్యాప్తంగా అక్రమంగా బెల్టు షాపుల్లో 24 గంటలు మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. మండలంలో కల్తీ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని, వందల రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తే కిక్కు రావడం లేదని వినియోగదారులు పేర్కొంటున్నారు. కల్తీ మద్యం సేవించిన దారిద్ర రేఖకు దిగున ఉన్న కుటుంబాలు అనారోగ్యం పాలై మూడు పదుల వయస్సులోనే తను చాలించడంతో వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయి. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో లైసెన్స్ మద్యం షాపులలో నిపుణులైన కొందరు వ్యక్తులు నైపుణ్యంతో మూతలు తీసి మద్యం కల్తీ చేసి విక్రయాలు జరిపిన సంఘటనలు సైతం ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలిన ప్రజలు కోరుతున్నారు.

సర్పంచ్‌లకు వీడ్కోలు

ఐనవోలు,ప్రభాతవార్త

రేపటితో సర్పంచ్‌ల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో మంగళవారం హన్మకొండలోని వడ్డెపల్లిలో ఉన్న ఐనవోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు అధ్యక్షతన సర్పంచ్‌లకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో సర్పంచ్‌లు పడిన కష్టాలు వారి గ్రామాలను అభివృద్ధి చేసిన తీరును వివరించారు. గత ప్రభుత్వ సహకారంతో ఎన్నో రకాలుగా గ్రామ అభివృద్ధికి కృషి చేశామని సర్పంచ్‌లు భావోద్వేగంతో జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం సర్పంచ్‌లను శాలువాలతో సన్మానించి, షీల్డ్‌లను బహుకరించారు. ఆత్మీ వీడ్కోలు సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీవో రఘుపతిరెడ్డి, ఏపీవో నక్క కుమారస్వామి, ఎంపీటీసీలు కడ్డూరి రాజు, తాటికాయల రమేష్, మెరుగు రాజేందర్, కొత్తూరి కల్పన, చాట్ల అరుణ, సోమేశ్వర్‌రావు, సర్పంచ్‌లు జన్ను కుమారస్వామి, కత్తి దేవేందర్‌గౌడ్, కంజర్ల రమేష్, బోయినపల్లి శ్రీనివాస్‌రావు, బరిగెల ఆరోగ్యం, మారపల్లి వెంకట్‌రెడ్డి, బాల్‌రెడ్డి, కర్మిళ్ల ప్రేమలత, గండి మల్లిక, గోకే రేణుక, కట్కూరి రాజమణి, పోలేపాక స్వర్ణ, పిడుగు రజిత, యాకర మంజుల, ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, పంచాయితీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

కొకొండలో యువకుడి దారుణ హత్య

నడికూడ,ప్రభాతవార్త:

హన్మకొండ జిల్లా నడికూడ మండలంలో జరిగిన హత్య ఘటన గ్రామంలో కలకలం రేపింది. ఈ ఘటనలో గ్రామానికి చెందిన మేకల యుగందర్ అనే యువకుడు వయస్సు 36 మృతి చెందాడు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసుల వివరాల ప్రకారం గ్రామంలో ఒకరి దశదిన కర్మ రోజున కథచెప్పే కార్యక్రమంలో ఉన్న యుగందర్‌పై అదే గ్రామానికి చెందిన మేకల సిద్దు అనే వ్యక్తి బైక్‌పై వచ్చి యుగందర్‌ను గొడ్డలితో నరికాడు. తీవ్ర రక్తస్రావం జరగగా వెంటనే అతని బందువులు, స్నేహితులు పరకాల ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. పాత కక్షలతో హత్య చేసినట్లు మేకల సిద్దుపై మేకల రాజవీరు ఇచ్చిన పిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేశారు. పరకాల రూరల్ సీఐ మల్లేశ్ దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు మేకల సిద్దు పరారీలో ఉన్నట్లుగా పోలీసులు తెలిపారు. ఘటనా స్థలాన్ని పోలీసులు, పోలీసు జాగిలాలు పరిశీలించి, అధారాలు సేకరించారు. యుగందర్ ధర్మసమాజ్ పార్టీలో జిల్లా ప్రధానకార్యదర్శిగా పని చేస్తాడు. యుగందర్ హత్య గ్రామంలో కలకలం రేపగా ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించినట్లుగా తెలిసింది.

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

తుర్కపల్లి ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం కొండాపురం, వెంకటాపూర్ గ్రామాల్లో సిడిపి నిధుల ద్వాఆర నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, డొంకని మల్లేష్, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరిశెట్టి నరిసింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో క్రీడలను వెలికి తీయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

విద్యార్థుల్లో గల క్రీడలను వెలికి తీయాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన మెరుగు అశోక్ కుమారుడు వాసాలమర్రి పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఉన్ని కృష్ణ ఇటీవల జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైనందున క్రీడలకు ప్రోత్సాహకంగా, వారికి ఖర్చులకు ఆర్థిక సహాయంగా రూ.3వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పలుగుల వెంకటేశ్వర్లు, పోగుల నరసింహులు, మెరుగు సతీష్, పలుగుల యాదగిరి, దొమ్మాట రాజు, పలుగుల జనార్ధన్, ఆకుల శ్రీనివాస్, పర్వతం రాజు, గడ్డమీది వేణు, కాసుల సాయి మనోజ్, పోతురాజు మహేందర్, మచ్చ నరేష్, మచ్చ బాబు, మండలి భాను ప్రకాష్, పలుగుల ప్రశాంత్, బూసి ప్రకాష్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

వలిగొండ ప్రభాతవార్త:

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని భువనగిరి డీటీఓ గంట రవిందర్ అన్నారు. మంగళవారం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా స్థానిక గాయత్రి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. మైనర్లు బైన్ నడపడం నేరం, మైనర్లకు వాహనాలు ఇవ్వకడం కూడా నేరమే అని, బైక్‌పై వెళ్లేటప్పుడు హెల్మెట్స్, కారులో వెల్లెటప్పుడు సీటు బెల్టు తప్పనిసరి ధరించాలని, పిల్లలు తమ తల్లిదండ్రులకు చెప్పాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దని చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ గాంధీకి నివాళులర్పించిన ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద, గాంధీనగర్‌లోని గాంధీ విగ్రహానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య పూలమాల వేసి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్, మండల అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాధపురంలో మహాత్మ గాంధీకి నివాళులు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో మంగళవారం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రఘునాధపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజ్జాల రమేష్, చెట్లపల్లి శ్రీధర్, బిజ్జాల వెంకట లింగం, ఉప్పల రమేష్, ఉప్పల నర్సింలు, బిజ్జాల నాగేష్, బిజ్జాల ఈశ్వర్, బిజ్జాల విశ్వనాధం, బిజ్జాల స్వామి, బెజగం ఆత్మలింగం తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం నరేందర్ అనారోగ్యంతో మరణించడంతో 1992-93 సంత్సర 10వ తరగతి క్లాస్ మెంట్స్ ఆయన కుటుంబాన్ని పరామర్శించి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తోటి ప్రాణ స్నేహితుడు మరణించడం చాలా బాధాకరమైన విషయమని, తమ ప్రగాఢ సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి క్లాస్ మెంట్స్ కల్లూరి రామచంద్రారెడ్డి, పిడుగు ఐలయ్య, తునికి శ్రీనివాస్ గౌడ్, ఆకుల శేఖర్, కూతురు నర్సింలు, గడ్డమీది యాదగిరి, నునావత్ మహేందర్, నునావత్ పత్య తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

స్టాఫ్‌నర్స్ ఉద్యోగానికి ఎంపిక

కాళేశ్వరం, జనవరి 30, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన చకినారపు శశికల, పూత సౌందర్యలకు ఇటీవలె తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన స్టాఫ్‌నర్స్ ఉద్యోగాల జాబితాలో పేరు ఉండడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. వీరు ఇద్దరు ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో వారి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు వారిని అభినందించారు.

లక్కమారి కాపుసంఘం కమిటి ఎన్నిక

చెన్నారావుపేట, జనవరి 30, ప్రభాతవార్త



మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో లక్కమారి కాపు సంఘం నూతన కమిటిని సభ్యులు మంగళవారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కూస కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా కొనుకటి రాజు, ప్రధాన కార్యదర్శిగా కూస రవికుమార్‌లు ఎన్నికయ్యారు. అలాగే సభ్యులుగా సింగిరెడ్డి ప్రతాప్, పెండ్లి కుమారస్వామి, పెండ్లి రాజశేఖర్, సింగిరెడ్డి సురేష్, పెండ్లి రాజేందర్, కూస కర్ణాకర్‌రెడ్డి, పెంతల రాజు, కొనకటి నవీన్, పెండ్లి కొమురెల్లిలు ఉన్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కూస రాజయ్య, దూడ రాజిరెడ్డి, అనుమలు కుమారస్వామి తదితరులు ఉన్నారు.

జాతీయ కబడ్డీ పోటీలకు గిరిజన విద్యార్థి

చెన్నారావుపేట, జనవరి 30, ప్రభాతవార్త

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు మండలంలోని రాంసింగ్‌తండాకు చెందిన భూక్య విక్రమ్ ఎంపికయ్యాడు. హన్మకొండలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడన్నారు. సిద్దిపేటలో ఈ నెల 12న జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో హన్మకొండ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడన్నారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 1న బాచుపల్లిలో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ మేరకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ఒలంపిక ప్రెసిడెంట్ ఎండి అజీజ్‌ఖాన్, సారంగపాణిలు ఇట్టివివరాలు వెల్లడించారు. జిల్లా అసోసియేషన్ సభ్యుడు కోచ్ కృష్ణారెడ్డి అక్రమ్‌ఖాన్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నాడన్నారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, బందువులు మిత్రులు హర్షం వ్యక్త ంచేసి అభినందించారు. జాతీయ స్థాయిలో సైతం ఇదే విధంగా సత్తాచాటి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుండి ఒకరి బహిష్కరణ

చెన్నారావుపేట, జనవరి 30, ప్రభాతవార్త

చెన్నారావుపేటకు చెందిన బొంత శ్రీనివాస్ అనే వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్ తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇకపై శ్రీనివాస్‌కు పార్టీతో ఎలాంటి సంబందం లేదన్నారు.

సర్పంచ్‌లకు ఆత్మీయ సన్మానం

పర్వతగిరి, జనవరి 30, ప్రభాతవార్త

పర్వతగిరి ఎంపిడివో కార్యాలయంలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు జిపిడిపి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఐదు సంవత్సరాలు పదవీ పూర్తి చేసుకున్న సర్పంచ్‌లకు ఆత్మీయ సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి కమల, వైస్ ఎంపిపి రాజేశ్వర్‌రావు, డబ్ల్యు కోఆప్షన్ సర్వర్, ఎంపిడివో సంతోష్‌కుమార్, ఎంపివో శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

సర్వేస్‌కు రాష్ట్ర స్థాయిలో పదవులు ఇవ్వాలి

కాటారం, జనవరి 30, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో ఐదుసార్లు శాసనసభ సభ్యులుగా ఎన్నికవ్వడం చాలా హర్షించదగ్గ విషయం అని, విజయం వెనుకాల అనేకమంది కార్యకర్తల కృషి ఉందని అందులో భాగంగానే మంథని మండలం ధర్మారం గ్రామానికి చెందిన పూదరి సర్వేస్ గౌడ్ సేవలు వెలకట్టలేనివని శ్రీధర్‌బాబు గెలుపుకోసం సర్వేస్ అహర్నిషలు శ్రమించి నియోజకవర్గంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం సందర్శిస్తూ అర్ధరాత్రి 1,2 సమయంలో కూడా టిఆర్ఎస్, బిజేపి, ప్రజాసంఘాల నాయకులతో చర్చించి అనేక మంది సర్పంచ్‌లను, ఎంపిటీసీలను, మండల, గ్రామస్థాయి నాయకులను కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో చేర్పించి, అదేవిధంగా కొంతమంది తెరాస బడా నాయకులను అంతర్గతంగా శ్రీధర్‌బాబు గెలుపు కోసం పని చేయించి, ఎలాంటి స్వార్థం లేకుండా శ్రీధర్‌బాబు గెలుపే ధ్యేయంగా రాత్రి, పగలు కష్టపడ్డ పూదరి సర్వేశ్

సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో ఉన్నతమైన పదవులను కల్పించాలని మంత్రి శ్రీధర్‌బాబును కాటారం, మహదేవపూర్, మహముత్తారం, మల్హర్‌రావు, పలిమెల మండలాల నాయకులు ఇసునం మహేందర్, దావు భగవాన్ రెడ్డి, పొట్ట పోచయ్య, రాజయ్య, పొట్టన్న, సురేందర్, చందు, రవీందర్, స్వామి, రవి తదితరులు ప్రకటన ద్వారా కోరారు.

రోడ్డు ప్రమాదాలపై కొయ్యూరు పోలీసుల అవగాహన

-పాల్గొన్న కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు

మల్హర్‌రావు, జనవరి 30, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో భారీ వాహనాలు నడిపే లారీ డ్రైవర్‌లకు, ఆటో డ్రైవర్‌లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు మాట్లాడారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, చట్టరీత్యా నేరమని, అది మనకు మన తోటి ప్రయాణీకులకు ప్రమాదకరమని తెలిపారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడపాలని సూచించారు. కార్యక్రమంలో కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆగ్రోస్ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించిన అధికారులు

కాటారం, జనవరి 30, ప్రభాతవార్త

కాటారం మండలంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను కాటారం తహశీల్దార్ నాగ రాజు, వ్యసాయాధికారి గిరి రామకృష్ణలు సంయు క్తంగా మంగళవారం తనిఖీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండ లంలోని ఏఆర్ఎస్ కె-1, 2, ఏఆర్ఎస్ కె గంగారంలో తనిఖీలు నిర్వ హించారు. తనిఖీల్లో ఇంటి నెంబరు, లైసెన్సు ప్రతులను పరిశీలించారు.

గాంధీజీ ఆశయ సాధనకు పాటుపడాలి

మహముత్తారం, జనవరి 30, ప్రభాతవార్త

గాంధీజీ ఆశయ సాధనకు పాటుపడాలని మహ ముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. మహత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యంపిడిఓ ఆంజనేయులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో యంపిఓ యం.శ్రీనివాస్ రావు, పిఆర్ ఏఈ యం.రమేష్ బాబు, పర్యవేక్షకులు పి.రమేష్ బాబు, కొర్లకుంట సర్పంచ్ నవీన్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు వేణు, శివశంకర్, ఐకేపి సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి హమీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం మొక్కలు మొలకెత్తేలా చూడాలి

-మహముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు

మహముత్తారం, జనవరి 30, ప్రభాతవార్త

నర్సరీలలో వంద శాతం మొక్కలు మొలకెత్తేలా నర్సరీల నిర్వాహకులు అందరూ చూడాలని మహముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు ఆదేశించారు. మండలంలోని నిమ్మగూడెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్, నర్సరీలను వారు సందర్శించారు. అనం తరం గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో పిఆర్ ఏఈ యం.రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

-మహముత్తారం(అడవిముత్తారం) ఎస్సై సుధాకర్ దాసరి

-ముమ్మరంగా వాహన తనిఖీలు..

మహముత్తారం, జనవరి 30, ప్రభాతవార్త

మేడారం జాతరను దృష్టిలో ఉంచుకొని మహముత్తారం (అడవి ముత్తారం) ఎస్సై సుధాకర్ దాసరి ఆధ్వర్యంలో మంగళవారం వాహన తనిఖీలను చేపట్టారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వ్యక్తిగత లైసెన్సు, వాహనానికి ఇన్సూ రెన్సును కలిగి ఉండాలని సూచించారు. నెంబర్ ప్లేట్‌లేని వాహనాలను, సరైన పత్రాలు లేని వాహనాలను, ఫెండింగ్ ఛలాన్ వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తనిఖీల్లో ఎస్సై వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు

కాటారం, జనవరి 30, ప్రభాతవార్త

కాటారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు మంగళవారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీజీ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ కలికోట శ్రీనివాస్‌తో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేటి యువత గాంధీజీని

ఆదర్శంగా తీసుకోవాలి

-వాసవిక్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు

మల్హర్‌రావు, జనవరి 30, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపిపి మల్హర్‌రావు, ఎంపిడిఓ నరసింహ మూర్తిలు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపిఓ గిరి హరీష్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుక్కడం వెంకటేశ్వర్లు, వాసవిక్లబ్ మండల అధ్యక్షులు కుక్కడపు అశోక్, కుక్కడపు సత్యనారాయణ, ఒల్లాల రమేష్, ఒల్లాల నాగరాజు, రేపాల హరీష్, ఎల్గూరి శ్రీనివాస్, యాంసాని రమేష్, కొడిమ్యాల భాస్కర్, సంతోష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

బిజెహెచ్‌పిఎస్ ములుగు జిల్లా ఇంచార్జ్‌గా రజనీకాంత్

మల్హర్‌రావు, జనవరి 30, ప్రభాతవార్త

ములుగు జిల్లా బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి కమిటీ ఇంచార్జ్‌గా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మండలానికి చెందిన తూర్పాటి రజనీకాంత్‌ను నియమిస్తూ వ్యవస్థాపక అధ్య క్షుడు సిరిగిరి మన్యం మంగళవారం హైదరాబాద్‌లోని బీసీ హాల్లో జరిగిన సమావేశంలో ప్రకటించారు. ఈసందర్భంగా రజనీకాంత్ మాట్లా డారు. తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ బేడ బుడగ జంగాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన కుల పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

కొయ్యూరు పాలకవర్గానికి ఘన సన్మానం

మల్హర్‌రావు, జనవరి 30, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య మాట్లాడారు. నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన కొయ్యూరు గ్రామానికి తొలి సర్పంచ్‌గా సిద్ధి లింగమూర్తి, ఉపసర్పంచ్‌గా కొండురు మమత, పాలకవర్గ సభ్యులు గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో మండల బీసీ సంఘం సీనీయర్ నాయకులు యాదండ్ల రామన్న, చిన్న మల్లయ్య, సమ్మయ్య, రాజయ్య, రవి, గట్టయ్య, తిరుపతి, పోతరాజు, శంకర్, మహిళా నాయకురాలు రజిత తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా పన్నుల వసూళ్లు జరగాలి

-బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌భాషా

వరంగల్ మున్సిపాలిటీ, జనవరి 30

ప్రభాతవార్త :

బిల్‌కలెక్టర్లు ప్రణాళిక బద్ధంగా వసూళ్లు జరపాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్‌హాల్‌లో ఆయన రెవెన్యూ, శానిటేషన్ అధికారులతో ఆస్తి, నీటి, ట్రేడ్‌లైసెన్స్ పన్నుల వసూళ్ల పురోగతిపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగుసూచనలు చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్ను వసూళ్ల ప్లాన్‌ఆఫ్ యాక్షన్ ప్రకారం జరగాలని, గత పదిసంవత్సరాలలో వసూళ్ల విధానాల్లో అవలంభించిన పద్ధతులే ప్రస్తుతం పాటిస్తున్నారని, ఇది సరైన విధానం కాదని, పన్ను చెల్లించని వారికి రెడ్‌నోటీస్‌లు జారీచేయాలని ఇదివరకే ఆదేశించినా అనుకున్న స్థాయిలో రెడ్‌నోటీసులు జారీచేయకపోవడంపట్ల అసంతృప్తి వ్యక్తంచేశారు. డిసెంబరు-జనవరి లోగా పన్నులు చెల్లించాలని చట్టంలో పేర్కొనడం జరిగిందని, టాక్స్‌లు చెల్లించని వారికి నల్లా, ఎలక్ట్రిసిటి సేవలు నిలిపివేసే అవకాశం ఉందని, ప్రజల్లో అవగాహన కలిగించాలని, పన్నుల వసూళ్ల తీరు పరిశీలన కోసం ఫిబ్రవరి మాసం నుంచి ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తారని, పన్నులు వసూళ్ల జరిపే క్రమంలో ట్రేడ్ వసూళ్ల జరపాలని, ఇప్పటివరకు 46శాతం మాత్రమే పన్ను వసూళ్లజరిగాయని, వందశాతం పన్నుల వసూళ్లకు కేవలం రెండునెలల సమయం మాత్రమే ఉందని, ఫిబ్రవరి 15వరకు కనీసం 20శాతం పన్నుల వసూళ్లలోపురోగతి ఉండాలని లేనిచో సంబంధిత బిల్‌కలెక్టర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్‌లు అనిసుర్‌రషీద్, రవీందర్ యాదవ్, సీఎంహెచ్‌వో డా.రాజేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఆర్‌ఓలు యుసుఫోద్దీన్, సుదర్శన్‌పాల్గొన్నారు.

వందశాతం పన్నుల వసూళ్లు చేయాలి

- బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్

వరంగల్ మున్సిపాలిటీ, జనవరి 30

ప్రభాతవార్త :

వందశాతం పన్నుల వసూళ్లు చేయాలని బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. మంగళవారం బల్దియా పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న పన్నుల వసూళ్ల విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ ఆదేశించిన మేరకు పన్నుల వసూళ్లు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా జరగాలని, ప్రణాళిక బద్ధంగా వసూళ్లు కొనసాగాలని పన్నులు చెల్లించకుంటే నోటీసులు జారీచేసి వసూళ్లు జరపాలని, టాప్ 100మంది పన్ను చెల్లింపుల జాబితా తయారు చేసుకుని క్రమబద్ధంగా ముందుకు సాగాలని అదనపు కమిషనర్ తెలిపారు.

-రూ.50వేల పన్ను చెల్లించిన స్క్రాప్ యజమాని..:

బల్దియా పరిధిలో 15వ డివిజన్‌కు చెందిన స్క్రాప్ యజమాని బకాయి ఉన్న ప్రాపర్టీ టాక్స్ రూ.50వేలు అదనపు కమిషనర్‌కు అందచేశారు. ఈసందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగర వాసులు విధిగా పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారులు షాహ్జదిబేగం, శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సునీల్, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

పూర్తి ఫీజులు ప్రభుత్వమే చెల్లించాలి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 30

ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న బీసీ ఈబీసీ విద్యార్థులకు ఎలాంటి ఆంక్షలు నిబంధన లేకుండా పూర్తి ఫీజులను ప్రభుత్వమే చెల్లించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డా.తిరునహరి శేషు బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రవెంకటేశానికి వినతిపత్రం అందచేశారు. తెలంగాణ సెక్రటేరియట్‌లో బుర్ర వెంకటేశంను కలిసి వినతిపత్రం అందచేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదివే బీసీ విద్యార్థులకు ర్యాంకుతో సంబంధం లేకుండా పూర్తిగా ప్రభుత్వమే ఫీజులు చెల్లించాలని విజ్ఞప్తిచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు ఫీజులపై ఆంక్షలు పెట్టడం వల్ల బీసీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పూలే విదేశీ విద్యాజ్యోతి పథకం కింద ప్రతీ సంవత్సరం రెండువేల మంది బీసీ విద్యార్థులను విదేశాలకు పంపించే విధంగా పథకంలో మార్పులు చేపర్పులు చేయాలని విజ్ఞప్తిచేశారు. ఈసందర్భంగా బుర్రవెంకటేశం మాట్లాడుతూ బీసీ సంక్షేమంపై సీఎం సమీక్ష నిర్వహించారని, పూర్తి ఫీజులు చెల్లించడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు.

ఎల్కతుర్తి ఏఎస్ఐ నర్సింహారెడ్డి వరంగల్‌కు బదిలీ

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండల కేంద్రం పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ నర్సింహారెడ్డి వరంగల్ సిపి ఆఫీస్‌కు బదిలీ అయినట్లు పోలీస్ వర్గాలు తెలిపారు. బదిలీ అయిన విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ రాజ్ కుమార్ పోలీసు వర్గాల ఆధ్వర్యంలో ఏఎస్ఐ నర్సింహారెడ్డికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్కతుర్తికి పిఎస్‌కి సేవలను గుర్తిచేస్తూ తమ వృత్తి ధర్మాన్ని కొనసాగించేవారని, అంత ఏజ్‌లో ఉన్నప్పటికీ భార్య భర్తల భూమి తగద కానీ కొన్ని ఇతర విషయాలపై క్షుణ్ణంగా ఆలోచించి కేసులు లేకుండా కాంప్రమైజ్ చేసేవారని వారు తెలిపారు.

నరసింహారెడ్డి బదిలీ అవడం బాధాకరమని, ఆయన ఎక్కడ ఉన్నా ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవా చేసే విధంగా ఉండాలని పోలీస్ వర్గాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్ కుమార్‌తో పాటు కానిస్టేబుల్‌లో కుమార్ స్వామి, రంజిత్, నిరంజన్, బక్కయ్య, వెంకన్న, సురేందర్, రాజ్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సాహిత్యం ప్రజలను స2మాజానికి దగ్గరకు చేస్తుంది

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 30 ప్రభాతవార్త :

సాహిత్యం ప్రజలను సమాజానికి దగ్గరకు చేస్తుంది.. తద్వారా సామాజిక చైతన్యం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ సెమినార్ హాల్‌లో తెలుగు విభాగ అధిపతి ఆచార్య బన్నఐలయ్య అధ్యక్షతన కేయూ, వల్లంపట్ల ఆర్ట్స్ డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్‌సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 30, 31తేదీలలో రెండురోజుల జాతయ సదస్సు వల్లంపట్ల సాహిత్యం-సామాజిక చైతన్యం అంశంపై నిర్వహిస్తున్న సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గొప్ప చైతన్య శీలి ఆచరణవాది బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ వల్లంపట్ల నాగేశ్వర్‌రావు అన్నారు. విశిష్ట అతిథి బీఎస్.రాములు మాట్లాడుతూ సమాజంలోని సామాజిక రుగ్మతలను నిర్మూలించడానికి ఐదు దశాబ్దాల కాలంగా తన కలాన్ని, గలాన్ని అర్పించి నూతన సమాజ నిర్మాణానికి నిర్విరామంగా కృషిచేస్తున్న వల్లంపట్ల నాగేశ్వరరావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. కార్యక్రమంలో పర్యావరణ వేత్త ప్రొ.రతన్‌సింగ్ ఠాకూర్, కవయిత్రి రచయిత్రి అనిశెట్టి రజిత, ఆచార్య పి.కృష్ణమాచారి, డా.వల్లంపట్ల నాగేశ్వర్‌రావు, కామర్స్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు ప్రజలు సహకరించాలి

కలెక్టరేట్ (మట్టేవాడ), జనవరి 30 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని వరంగల్ ట్రాఫిక్ సీఐ పి.వెంకన్న వాహనదారులను కోరారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా వరంగల్ సీపీ అంబర్ కిశోర్‌ఝా ఆదేశాల మేరకు ఏసీపీ ఎం.భోజరాజు సూచనల మేరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ఆవరణలో వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలో భాగంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాహనాలు తనిఖీచేశారు. ఈ తనిఖీలో డ్రైవింగ్ లైసెన్స్‌లేని ద్విచక్ర వాహనాలను సీజ్‌చేవారు. అలాగే నెంబర్‌ప్లేట్‌లేని వాహనాలకు నెంబర్‌ప్లేట్‌లను వేయించారు.ఈసందర్భంగా ట్రాఫిక్‌సీఐ వెంకన్న మాట్లాడుతూ అన్నిరకాల వాహదారులు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని, తమ వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని, వాహనాలపై పరిమితికి మించి ప్రయాణించవద్దన్నారు. అదేవిధంగా వాహనాలకు ముందు, వెనుక తప్పనిసరిగానెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని విజ్ఞప్తిచేశారు. ట్రాఫిక్‌నియమాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డుప్రమాదాలను అరికట్టడంలో భాగంగా జిల్లా పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

దేవతల ఆలయాన్ని సందర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు

ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:

పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలం లోని కొండాయి గోవిందరాజులు ఆలయాన్ని, సారలమ్మ నాగులమ్మ వనదేవతను సందర్శించి గ్రామస్తులు, ఆలయ కమిటీ ద్వారా గుడి సమస్యలను అడిగి తెలుసుకుని, మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని గ్రామస్తులకు, ఆలయ కమిటీకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, డబ్బాకట్ల సత్యనారాయణ, పాయం

రాఘవయ్య, ఉపసర్పంచ్ మహేష్, కమలక్క, బొచ్చు నాగయ్య, బొచ్చు ప్రకాష్, అలం నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన ఓడ బలిజ సంఘం

ఏటూర్‌నాగారం,జనవరి 30, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎండి ఖాజామొహినుద్దీన్‌ను ఓడ బలిజ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గార ఆనంద్, రాష్ట్ర కోశాధికారి గార పోశాలు నాయకులతో మంగళవారం తహసీల్దార్‌ను మర్యాధపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా వారు మాటా ్లడుతూ గోదావరి నదీ తీర ప్రాంతంలో ఓడ బలిజలు చేపలపట్టడాన్ని ప్రధాన వృత్తిగా చేపట్టి జీవనం సాగిస్తున్నామని, ప్రభుత్వం నుండి సహాయ, సహకారాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. స్పందించిన తహసీల్దార్ ప్రభుత్వం నుండి మీకు అందే సంక్షేమ పథకాలను అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ భాను ప్రకాష్, ఓడ బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

కలెక్టరేట్ (ములుగు), జనవరి 30 ప్రభాతవార్త :

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసే అమరులైన త్యాగాలను మరువలేనివని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో ఘన నివాళుల ర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో భరతమాత విముక్తికోసం స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలను త్యాగం చేసిన త్యాగమూర్తుల జ్ఞాపకార్థంగా జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారిని స్మరించుకుంటు అదే దిశలో కృషిచేయాలని, అనంతరం వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ మౌనం పాటించారు. కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎ.కుమారస్వామికి డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 30 ప్రభాతవార్త :

కేయూ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ (సి) ఎ.కుమారస్వామి, ఎన్ఐటీ జంషెడ్పూర్ నందు గైడ్ అనన్య భట్టాచార్య పర్యవేక్షణలో తనయొక్క పరిశోధన గ్రంథాన్ని డిజైన్ అండ్ పెర్ఫార్మెన్స ఎవాల్యుషన్ ఆఫ్ రేసోనెంట్ కన్వర్టర్స్ ఫర్ ఇండక్షన్ హీటింగ్ అప్లికేషన్స్ అనే అంశంపూ పూర్తిచేసి ఈనెల 23న డాక్టరేట్ పొందారు. డాక్టర్ కుమారస్వామిని కేయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.పి.మల్లారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మహేందర్ విభాగాధిపతి కె.సుమలత, టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్‌స్టాఫ్ విద్యార్థులు అభినందించారు.

రోడ్డు నియమ నిబంధనలను పాటించాలి: సిఐ

ప్రభాతవార్త- బాలసముద్రం:

వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రత నియమ నిబంధనలకు అనుగుణంగా వాహనాలు నడపాలని వరంగల్ ట్రాఫిక్ సిఐ పి.వెంకన్న అన్నారు. మంగళవారం ఆయన రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా వరంగల్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా ఆదేశాల మేరకు ఏసీపీ భోజరాజు సూచనల మేరకు వరంగల్ ఆవరణంలో వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్ లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్‌లను వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని నరాకాల వాహనాలకు తప్పకుండా సంబంధిత డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని, వాహనాలపై పరిమితికి మించి ప్రయాణించరాదని, తమ వాహనాల నెంబర్ ప్లేట్ ముందు, వెనుక కలిగి ఉండాలని, ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా జిల్ల పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజలంతా సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

చిన్నారి బాలునికి జంగా ఆశీర్వాదం

ప్రభాతవార్త- బాలసముద్రం:

రాంపూర్ కరిష్మా గార్డెన్‌లో జంగా ఫాలోవర్ నరేందర్ యాదవ్ కుమారుడి మొదటి పుట్టిన రోజు వేడుకలలో డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, కాంటెస్ట్ కార్పొరేటర్ వస్పుల శంకర్, సందెల విజయ్‌కుమార్, డివిజన్ ప్రెసిడెంట్ కొప్పుల నవీన్‌యాదవ్, 62వ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిషన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్, క్యాప్ రాజు, నర్సింగ్, మాజీ ఎంపిపి బిల్లా రవి, హరి, ఇమ్మడి నాగరాజు, చింటూ తదితరులు పాల్గొన్నారు.

ములుగు వార్త

టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గం సమావేశం

ములుగు, జనవరి 29, ప్రభాతవార్త :

ఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ క్యాలెండర్, డైరీ 2024 ఆవిష్కరణ కార్యక్రమం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య అసోసియేట్ ప్రసిడెంట్ ఆర్. రాజేశ్వర్ రావు, కోశాధికారి భూక్య లాల్ నాయక్, వైస్ ప్రసిడెంట్ ఏ. కుమారస్వామి, గడ్డం రమాదేవి, జాయింట్ సెక్రటరీలు భూపాల్ రెడ్డి, కే. సరిత, నాలుగు మండల యూనిట్‌ల వివిధ ఫోరంలా అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ములుగు, జనవరి 30, ప్రభాతవార్త :

గ్రాడ్యూయేట్ అయిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని పీఆర్టీయుటిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్, యాకుబ్ రెడ్డిలు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని పాఠశాలలో వారు మాట్లాడుతూ వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికలో ఓటును నమోదు చేసుకొని వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విపత్తు సమయంలో సహాయం అందించడంపై అవగాహన

ఏటూర్‌నాగారం,జనవరి 30, ప్రభాతవార్త:

స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఎన్డిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం విపత్తు సమయంలో సహాయం అందించడంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డిఆర్ఎఫ్ బృందం విద్యా ర్థులకు విపత్తుల సమయాల్లో ప్రజల ప్రాణాలను ఎలా కాపాడాలి అనే అంశంపై డెమో ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డిఆర్ఎఫ్ ఇన్స్‌పెక్టర్ గౌతమ్ కుమార్, తహసీల్దార్ ఖాజామొహినుద్దీన్, సామాజిక వైద్యశాల సూపరిండెంట్ సు రేష్ కుమార్, డిటి రాజేశ్వరరావు, ఆర్ఐ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్, బత్తుల శంకర్, గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయులు సుభాష్, రవి, ఎన్డిఆర్ఎఫ్ బృందం పాల్గొన్నారు.

గ్రామ పాలకవర్గ సభ్యులకు సన్మానం

కొండమల్లేపల్లి 30 ప్రభాతవార్త

గ్రామపంచాయతీలో ఫిబ్రవరి 1న పదవీ కాలం ముగుస్తున్నందున మంగళవారం చింతకుంట్ల గ్రామపంచాయతీ పాలకవర్గం జనరల్ బాడీ సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ పంది రుద్రమ్మ శీను, ఉప సర్పంచ్ యేకుల సురేష్ మరియు వార్డు సభ్యులు రావుల విజయలక్ష్మి, పంది సాలమ్మ, గుండాల కాశయ్య, గ్యార సరిత, ఆంజనేయులు పాల్గొని గ్రామపంచాయతీకి వారు చేసిన సేవలను ఒకరినొకరు పంచుకోని అనంతరం ఒకరికొకరు గౌరవంతో సత్కరించుకున్నారు. అదేవిధంగా పాలకవర్గ సభ్యులు మొదటి పంచాయతీ కార్యదర్శి జైందర్ నాయక్, ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి కృష్ణ,

పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఓట్లు వేసి గెలిపించి గ్రామాభివృద్ధికి సేవ చేసే భాగ్యాన్ని కలిగించినందుకు ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి, దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

ధోనియాల గ్రామానికి బస్సు సౌకర్యం

కొండమల్లేపల్లి 30 ప్రభాతవార్త

ధోనియాల గ్రామంలో బడి పిల్లలు, మహిళలు, వృద్ధులకు అందుబాటులో ఆర్టీసీ సేవలు ఉండాలనే ఉద్దేశంతో గ్రామస్తులు, విద్యార్థులు, యువకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జితేందర్ యాదవ్ విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించేందుకు చొరవ చూపిన కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి.

గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

మాడ్గులపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని మాడ్గులపల్లి మండలం, గ్యారకుంటపాలెం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు రూ.20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డితో కలిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జొన్నలగడ్డ విజయ, ఎంపీటీసీ మసీముక్కు రజిత, ఉపసర్పంచ్ పిచ్చయ్య, మాజీ సర్పంచ్ విజయేందర్‌రెడ్డి, ఉప్పుల జీవన్‌రెడ్డి, మండల మహిళ కాంగ్రెస్ నాయకురాలు మారేపల్లి లక్ష్మిరెడ్డి, లక్ష్మారెడ్డి, జానయ్య, మామిడి వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

మాడ్గులపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:

మాడ్గులపల్లి మండల కేంద్రంలోని నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. సోమవారం జరిగిన క్రీడా పోటీలను మండల తహసీల్దార్, సహాయ సబ్ రిజిస్టార్ షేక్ జమీరోద్దిన్ త్రాసు వేసి క్రీడలను ప్రారంభించారు. ఎంపీడీవో దండ జితేందర్‌రెడ్డి, ఎఎస్ఐ మహమ్మద్ జాఫర్ తదితరులు పాల్గొని గ్రామీణ ప్రాంతంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న అంబేద్కర్ యూత్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పుల్లెంల సతీష్, అరుణ్‌కుమార్, అజయ్‌లతో పాటు మిర్యాలగూడ మండలం గుడూరు ,

బండి శేషారెడ్డి చిత్ర పటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

వేములపల్లి, జనవరి 30 ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన బండి శేషారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమె ల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా శేషారెడ్డి చి త్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బండి మహేందర్‌రెడ్డి, బండి యాదగిరిరెడ్డి, బండి శంకర్‌రెడ్డిలతో పాటు స్థానిక కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

తుంగతుర్తి, జనవరి 30 ప్రభాతవార్త:

విద్యార్థి దశ నుండే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సఖి కోఆర్డినేటర్ చైతన్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా సఖి కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు విదా ర్థులకు పోకస్కో చట్టం, లింగ వివక్షత, సమానత్వం, పిల్లల అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. వివిధ రకాల హెల్ప్‌లైన్ నెంబర్లను విద్యార్థులకు గుర్తుండే విధంగా ఉదాహరణతో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు భాస్కర్, ఉపాధ్యాయులు సహదేవ్, కృష్ణవేణి, రవికుమార్, హరికృష్ణ, రాజన్న, రాజు, సఖి సెంటర్ బాధ్యులు హేమలత, సుజాత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధికి కృషి చేసా

పెద్దవూర, జనవరి 30 ప్రభాతవార్త:

తండాల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కెకెతండా గ్రామపంచాయతీ పరిధిలోని బాసోనిబావి తండాలో ఎమ్మెల్సీ సిడిపి నిధుల ద్వారా రూ.5లక్షల సీసీ రోడ్లను, రూ.5లక్షల మట్టి రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్ ఎంపీపీ భగవాన్‌నాయక్, సర్పంచ్ శంకర్‌నాయక్, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, జిల్లా బీఆర్ఎస్ నాయకులు రమావత్ రవినాయక్, ఉపసర్పంచ్ చిరంజీవి, బానావత్ మోతిలాల్, రవి నాయక్, బికోజి నాయక్, మని నాయక్, రాంకోటి నాయక్, హర్యా నాయక్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, ఎల్లయ్య, అశోక్‌నాయక్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ ఆశయాలను అమలు చేయాలి

మేళ్లచెరువు జనవరి 30 ప్రభాతవార్త

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మహాత్మా గ్రాంధీ వర్ధంతి కార్య క్రమాలలో తహసిల్దార్ పోలేని జ్యోతి మాట్లాడుతూ మహాత్మా గ్రాంధీ పవిత్రఆశయాలను అమలుచేసేందుకు ప్రతి ఒక్కరు శ్రద్ధతో పనిచేయాలని అన్నారు. పాఠశాలల్లో, మండలంలోని అన్ని గ్రామాల్లో మహాత్మా గ్రాంధీ వర్ధంతి కార్యక్రమాలను శ్రద్ధగా నిర్వహించారు.

ఘనంగా హనుమాచాలీసా పారాయణములు

మేళ్లచెరువు జనవరి 30 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయసా వ్మి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమాచాలీసా పారాయణములు, సింధూరంతో అలంకరణలు, తమలపాకులతోఅర ్చనలు, అభిషేకములు, హారతులు, అన్నప్రసాదవితరణ, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మ న్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలి

మేళ్లచెరువు జనవరి 30 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులోగల పశువైద్యశాల ఆవరణలో ఈనెల 31న బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మెగా ఉచిత పశువైద్య శిబిరాన్ని, ఉ చిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, రైతులు, పశువుల పెంపకందారులంతా ఉపయోగించుకోవాలని మై హోం ఇండస్ట్రీస్ మహా సిమంట్ అధికా రులు శ్రీనివాసరావు, డాక్టర్ నాగేశ్వరరావు, మండల పశువైద్యాధికారి ఉషారాణి అన్నారు. అన్ని రకాల పశువులకు, గొర్రెలకు, మేకలకు ఉచిత వైద్యం, ఉచిత మందులు, వ్యాధినిరోధక టీకాలు, పెంపుడు కుక్కలకు ఉచిత వైద్యం, ఉచిత మందులు అందజేస్తామని, పశువుల, గొర్రెలు, మేకలకు, కుక్కల పెంపకందారులంతా ఉపయోగించుకోవాలని కోరారు.

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

శాలిగౌరారం 30 ప్రభాతవార్త

శాలిగౌరారం మండలం తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మందుల సామెల్ పంపిణీ చేశారు. అనంతరం ఆకారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎర్ర రణీల యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు కందల సమరంరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆశా వర్కర్లు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు

-జిల్లా అదనపు కలెక్టర్ కే.వెంకటేశ్వర్లు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యకలాపాలు జావుగా సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసు కుంటు న్నామని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నిర్వహణపై జిల్లా అధికారులతో కూడిన 7కమిటీలను ఏర్పాటు చేశారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లా డుతూ సమీకృత జిల్లా కలెక్టర్‌ను అక్టోబర్ 9, 2023న ప్రారంభించుకున్నామని, అనంతరం జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు సమీకృత జిల్లా కలెక్టరేట్‌కు షిఫ్ట్ కావడం జరిగిందన్నారు. సమీకృత జిల్లాకలెక్టరేట్ పరిసరాలను పరి శుభ్రంగా పచ్చదనంతో నిర్వహించేందుకు, సమగ్రత జిల్లా కలెక్టరేట్ వివిధ శాఖల కార్య కలా పాలు సజావుగా కొనసాగేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 7కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి, జిల్లా ప్రజాపరిషత్ సీఈఓ ఒలతో పారిశుద్ధ్య కమిటీ, జిల్లా హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ అధికారి, డిఆర్‌డిఓ, జిల్లా వ్యవసాయాధికారిలతో గ్రీనరీ కమిటీ, అదనపు కలెక్టర్(రెవెన్యూ), కలెక్టరేట్ పరి పాలన అధికారి, ఈడిఎంలతో హాజరు కమిటీ, జిల్లా ఆర్‌అండ్‌బీ ఇంజనీర్, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రాతో నీటి సరఫరా కమిటీలను ఏర్పాటు చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి, జిల్లా ఎస్సీ అధికారి, జిల్లా సంక్షేమాధికారులతో ఉద్యోగుల సంక్షేమ కమిటీ, ఎన్‌పిడిసిఎల్ఎస్ఈ, ఆన్‌అండ్‌బి డిఈఈ, ఈడి ఎస్సీ కార్పోరేషన్, జిల్లా పిఆర్ ఇంజనీర్‌లతో విద్యుత్ కమిటీ, ఈడీఎం, ఎన్ఐసి శ్రీకర్, హెచ్‌హెచ్‌పి రమేష్, టిఎన్‌డబ్ల్యూ ఏఎన్ క్రాంతిలతో ఐటీ కమిటీ సైతం ఏర్పాటు చేశామని

అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సజావుగా ఇబ్బందులు లేకుండా నిర్వ హించేందుకు 7కమిటీలు సంబంధిత సమస్యలు వచ్చినప్పుడు వెంటనే స్పందించి వాటిని సరిష్కరించి, సమీకృత కలెక్టరేట్ నిర్వ హణలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసు కోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈసమావేశంలో సంబంధిత కమిటీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి సస్పెండ్ చేయాలి

నర్సంపేట, జనవరి 30, ప్రభాతవార్త

మార్కెట్‌లో అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికారులు, నాయకులపై జరిపి చర్యలు తీసు కోవాలని తెలంగాణ రైతుకూలీ సంఘం నాయ కుల ఆధ్వర్యంలో పలువురు రైతులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వ మార్కెట్ ద్వారా రైతుల మొక్కజన్నులను కొనుగోలు చేసిన సందర్భంలో ఆయా కొనుగోలు సెంటర్ల వద్ద ఏడిఏ ఆధ్వర్యంలో ఏఈవోలను పెట్టి ముక్కలు సరిగా లేవు అని అనేక కుంటి సాకులు చెప్పి రైతులను ఇబ్బందులకు గురి చేసి ఒక బస్తాకు రెండు కిలోల నుండి మూడు కిలోల వరకు కాంట ఎక్కువ పెట్టించాడు. అలాగే రైతులే తమ సొంత డబ్బులతో గన్నీ సంచులు కొనుగోలు చేసుకొని సెంటర్ నుండి తమ సొంత ఖర్చులతో రవాణా చేసుకొని ప్రభుత్వ అధికారులు కేటా యించిన గోదాములకు తరళించుకొని పోయారు. ప్రభుత్వం మాత్రం రైతులు గన్నీసంచులు డబ్బులు రవాణా చార్జీలను మార్కెడ్ అధి కారులకు చెల్లించింది. మార్క్‌ఫెడ్ అధికారులతో ఏడిఏ తోట శ్రీనివాసరావు కుమ్మక్కై డబ్బులను ఒక్క రవాణా కాంట్రాక్టర్ అకౌంట్లో జమ చేయించి సుమారు మూడు కోట్ల రూపా యలను తమ సొంత ఎకౌంట్లో జమచేయించుకున్నాడు. రైతులకు మాత్రం ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా రైతుల అకౌంట్లో జమచేయలేదు. చెల్లిం చలేదు. ప్రభుత్వం ద్వారా రైతులకు మంజూరు అయిన సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు కొనుగోలు చేసిన సందర్భంలో నాణ్యత ప్రమాణాలు పటించకుండా కాంట్రాక్టర్లతో కుమ్మక్కయి అవినీతికి పాల్పడుతూ నాణ్యత లేని పనిముట్లను యంత్రాలు అయినా టార్పలిన్ పవర్ స్ప్రేయర్లు

ట్రాక్టర్లు తదితర పనిముట్లకు రైతులకు అంటగట్టి లబ్ధిపొందుతున్నారన్నారు. ప్రభుత్వ ధనాన్ని మింగేసిన అధికారులపై విచారణ జరిపి అట్టి డబ్బులు రివకరీ చేసి శాఖరపరమైన చర్యలు తీసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర ఆనంద్, కార్యదర్శి ఈర్లపైడి నాయకులు, భూమ అశోక్, ఈరెల్లి రామచందర్, శివరాత్రి కుమార్, అజ్మీరపూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఫలాలు ప్రజలకు అందేలా చేస్తాం: ఎమ్మెల్యే దొంతి

-ఆరు గ్యారంటీలు నిరుపేదలకు వరం

-సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలి

-గ్రామగ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

దుగ్గొండి, జనవరి 30, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఫలాలు ప్రజలకు అందేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం కృషి చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తొగర్రాయి, శివాజీనగర్, వెంకటాపురం, మండల కేంద్రం, గోపాలపురం, చంద్రయ్యపల్లి గ్రామాల్లో మంగళవారం నూతన గ్రామపంచాయతీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రతి కార్యకర్త గ్రామాల్లో ప్రజలకు చేరే వేసేవిధంగా పాటుపడాలన్నారు. అర్హులైన నిరుపేదలకు సంక్షేమ ఫలాలు నిరుపేదలకు అందేవిధంగా కృషి చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో

సర్పంచ్‌లు ఓడేటి తిరుపతిరెడ్డి, లింగంపెల్లి ఉమారవీందర్, హింగోలి రాజేశ్వర్‌రావు, తోకల మంజుల నర్సింహారెడ్డి, నీలం పైడయ్య, పల్లాటి భవాని కేశవరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, వైస్ ఎంపిపి పల్లాటిజైపాల్‌రెడ్డి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, డీఈ ఇజ్జగిరి, పిఆర్ఎఇ వెంకటేశ్వర్లు, డాక్టర్లు రామ్మోహన్, శారద, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఎర్రల బాబు, చుక్క రమేష్, తోకల శ్రీనివాస్‌రెడ్డి, మట్ట రాజు, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, పెండెం రామానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీప్యాట్‌లపై విస్తృతప్రచారం కల్పించాలి

మొదటి పేజి తరువాయి

కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఏనుమాముల గోడౌన్‌లో శిక్షణకొరకు భద్రపరిచిన రిజర్వ్ ఈవీఎం యంత్రాల్లో 8యంత్రాలను, వీవీప్యాట్లను తీసి ఆయా నియోజకవర్గ ఈఆర్వోలను కేటాయించినట్లు తెలిపారు. అదేవిధంగా సదస్సుకోసం జిల్లా లోని పోలింగ్ నిర్వహించే కేంద్రాలలో వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాల యంతోపాటు జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయం పరిదులైన వరంగల్ జేడబ్ల్యుఎంసీ కార్యాలయంలో, నర్సంపేట తహసీల్దార్ కార్యాల యంలో, వర్ధన్నపేట బస్‌స్టేష న్‌లలో ఏర్పాటు చేసినట్లు తెలి పారు. జిల్లాలో ముఖ్యమైన ప్రదే శాల్లో విస్తృతంగా అవాగాహన కల్పించ నున్నట్లు కలెక్టర్ తెలి పారు. కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర, స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మీ, డీపీఆర్వో ఆయూబ్‌అలీ, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, జిల్లా ఇన్ఫోర్మాటిక్ అధికారి అప్పిరెడ్డి, పర్యవేక్షకులు విశ్వనాథాయణ, జగదీష్, సదానందం, రమేష్, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట, జనవరి 30, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేటలో నేడు (31-01) జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్ ఒక ప్రకటణలో తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ, నర్సింగ్, ఐటిఐ చదివిన విద్యార్థులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని ప్రముఖ ప్రైవేటు కంపెనీలు అపోలోహోమ్‌కేర్‌లిమిటెడ్, ఆక్సిస్‌బ్యాంక్, హెచ్‌వన్, హెచ్‌ఆర్ సొల్యూషన్స్, ధరణి ఇన్ఫ్రాడేవలోపర్స్ ప్రై.లి.మి, విద్యార్థులు ఎంపిక కొరకు వస్తాయని తెలిపారు. బిజినెస్ డెవలప్మెంట్ సొర్సేస్ స్టోర్ ఎజ్జిక్యూటీవ్, ఎంటర్టన్మెంట్ సర్వీస్ ప్రొవైడర్, టెలి కాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్, లీడర్స్ వంటి జాబ్‌లకు ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు 18 నుండి 32 వయసు గలిగిన యువతీ యువకులు తమ ఒరిజనల్ సర్టిఫికేట్స్, జిరాక్స్ కాపీలతో ఇంటర్వ్యూకూ హాజరుకావాలన్నారు. అద నపు సమాచారం కొరకు 9177097456 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబు

-మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపిన సారక్క కుటుంబం

కాళేశ్వరం, జనవరి 30, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్ర ములు, శాసనసభ వ్యవ హరాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సిఎంఆర్ఎస్ ద్వారా మహదే పపూర్ మండలంలోని కిష్టారా వుపేట లోని నిరుపేద కుటుంబా నికి చెందిన సింగనవేని సారక్కకు 25వేల ఎల్ఓసిని మంజూరు చేయించారు. సింగనవేని సారక్క గత కొన్నిరోజులుగా థైరాయిడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తుండగా సహాయం కొరకు మంత్రి శ్రీధర్‌బాబుకు తెలుపడంతో వెంటనే స్పందించి మంత్రి సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం సారక్కకు 25వేల ఎల్ఓసి మంజూరు చేపించి ఆసుపత్రి సహాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం..

-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

-కాల్వపల్లిలో జిపి భవనం ప్రారంభోత్సవం

-కాల్వపల్లి, గిద్దెముత్తారంలను టేకుమట్లలో కలుపుతాం

-నియోజకవర్గ అభివృద్ధియే ప్రధాన ఏజెండా

చిట్యాల, జనవరి 30, ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిరుపేదలందరికీ పార్టీలకతీతంగా అంద జేయడం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని కాల్వపల్లి గ్రామంలో నిర్మించిన పంచాయతీ కార్యాలయాన్ని ఆయన మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ పులి సునీత-అంజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కాల్వపల్లి గ్రామానికి వెళ్లే దారిలో రూ.కోటి నిధులతో కల్వర్టు నిర్మిస్తామని, అలాగే కాల్వపల్లి, గిద్దెముత్తారం గ్రామాలను టేకుమట్ల మండలంలో కలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీల పథకాలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. సమావేశంలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, సర్పంచ్‌లు పోలవేణి పోషాలు, రత్నాకర్ రెడ్డి, ఎంపిటీసీ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాత్మగాంధీకి ఘన నివాళి

ప్రభాతవార్త-
హన్మకొండ(ప్రతినిధి,సుబేదారి,బాలసముద్రం

హనువ ఎకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతిని మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ చిత్రపటానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పూలమాల వేసి నివాళ్ల ర్పించారు. అదేవిధంగా వరంగల్ నగర పోలీస్

కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ మహేందరజీ, సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఎ.భారీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్లా, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగరాలే

తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కమీషనరేట్‌లో....

మహాత్మ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా ముందుగా మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ల ర్పించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీలు రాగ్యా నాయక్, సంజీవ్, సురేష్‌కుమార్‌లతో పాటు ఏసీపీలు, ఆర్ఐలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొ న్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

హనుమకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మగాంధీ 75వ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అధ్యక్షులు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్ పూలమాల వేసి నివాళ్లర్పించారు.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్,

కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, చీకటి శారద ఆనంద్, వీరగంటి రవీందర్, నాలుబోల సతీష్, మహిళా అధ్యక్షురాలు బంక సరళ, ముఖ్య నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

-గైర్హాజర్ అధికారులపై ఆగ్రహం.
-టేకుమట్ల రాఘవరెడ్డిపేట చలువాగులో తాత్కాలిక రోడ్డు ప్రారంభం...
-బండపల్లి నూతన గ్రామాపంచాయితీ భవన నిర్మాణానికి శంకుస్థాపన.
మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

టేకుమట్ల, జనవరి 30, ప్రభాతవార్త

అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తే మండలం, నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు మంగళవారం అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో రామకృష్ణాపూర్ టి గ్రామంలోని ఎమ్మార్సీ భవనంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలో పని చేసే ప్రభుత్వాధికారులు ప్రజా ప్రతినిధులు అందరూ సమన్వయంతో పని చేస్తే మండల ఎంతగానో అభివృద్ధి చెందుతుందని, మండల అధికారులు విధుల పట్ల అంకితభావంతో సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని, రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా సహాయక చర్యలు చేపట్టాలని మండలంలోని చేతిపంపులను పైపులైను వాటర్ ట్యాంకులను శుభ్రం చేస్తూ ఉండాలని నేటి పారుదల అధికారులు ఆయన ఆదేశించారు. మండలంలోని పలు గ్రామాల్లో మిగిలిపోయిన పనులను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని పలువురు సర్పంచ్‌లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి తీసుకుపోగా

అలసత్వం వహిస్తున్న అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశానికి జిల్లా ఉన్నతాధికారులు గైర్హాజర్ కాగా అట్టి అధికారులపై చర్యలు తప్పవని, మరోసారి నిర్వహించే మండల సర్వసభ సమావేశానికి అందరూ జిల్లా అధికారులు తప్పకుండా హాజరయ్యే విధంగా చూడాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. అనంతరం పదవి విరమణ చేస్తున్న గ్రామ పంచాయితీ సర్పంచులకు ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డిలు శాలు వాలతో మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. టేకుమట్ల రాఘవరెడ్డిపేట చలివాగులో విపత్తునిధుల ద్వారా మంజూరైన మట్టి రోడ్డును భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం టేకుమట్ల మండలంలోని బండపల్లి గ్రామంలో 20లక్షల రూపాయలతో నిర్మించబోయే నూతన గ్రామ పంచాయితీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, తహశీల్దార్ పి మంజూల, ఎంపిడివో పనస అనిత, ఎంపిఒ సురేష్, ఎంఈఒ కొడపాక రఘుపతి, అన్ని శాఖల అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధిపై ఎంత దూరమైనా వెళ్తా

- మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త- సుబేదారి:

నగరఅభివృద్ధిపై ఎంత దూరమైనా వెళ్తా నాలాలపై అక్రమ కట్టడాలు, నిర్మిస్తే సహించే ప్రసక్తే లేదని దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం పరువు నష్టం దావా కేసులో భాగంగా ఆదాలత్‌లోని హన్మకొండ జిల్లా కోర్టుకు హాజరై వారి వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2016 నవంబర్‌లో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా అక్రమంగా కట్టిన ఈ నిర్మాణాల వలన ప్రవహించే నీరు అంతా నయీమ్‌నగర్‌లోతట్టు ప్రాంతాలలోని ఇళ్లలో చేరాయి. గత ప్రభుత్వంలో మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు నాలాలపై ఉన్న అక్రమ కట్టడాలను తొలగించి నీరు నాలాల గుండా ప్రవహించే విధంగా చూడాలని అధికారులకు, ప్రజాప్రతినిదులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు అందరితో కలిసి నాలాల పర్యవేక్షణకు వెళ్లడం జరిగిందని ఆ



సమయంలో చైతన్య డిగ్రీ కాలేజ్ యజమాని పురు షోత్తంరెడ్డి ఉద్దేశ పూర్వ కంగా నాపై తప్పుడు ఆరో పణలు చేశారు. న్యాయ స్థానంపై పూర్తి నమ్మ కంతో ఈ తప్పుడు ఆరో పణలపై పురు షోత్తం రెడ్డిపై ఆ రోజున ఆరోజు పరువునష్టం దావా వేయడం జరిగిందని ఫిబ్రవరి 16వ తేదిన మళ్లీ కోర్టుకు హాజరుకావాలని జడ్జి సూచించగా అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారే ఇలా నాలాంటి వారిపై తప్పుడు ఆరోపణలు చేయడం చాలా బాధాకరమన్నారు.

మహాత్మా గాంధీ వర్ధంతికి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

నడికూడ,ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా నడికూడ మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవెందర్ గౌడ్,సీనియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి, రాష్ట్ర మాలమహానాడు అధికార ప్రతినిధి నీరటి రాములు,మండల యూత్ నాయ కులు అప్పం కుమారస్వామి నాయకులు, ప్రదాన కార్యదర్శి మాల హాల్ రావు కార్యకర్తలు తదితరులు పాల్గొని గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అహింసనే అయుదంగా మలుచుకుని ఏదైనా సాదించ వచ్చని నిరూపించిన గోప్ప మహనీయులు,స్వరాజ్య సాదనకు అహింస అనే ఆయు దాన్ని వాడి ప్రపంచానికి దాని ప్రాదాన్యతను తెలిసేలా చేసిన దీశాలి మహాత్మా గాంధీ అని అన్నారు.

నూతన గ్రామ పంచాయితీకి శంకుస్థాపన

టేకుమట్ల, జనవరి 30, ప్రభాతవార్త

టేకుమట్ల మండలంలోని బండపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయితీకి శంకుస్థాపన చేసిన భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మండలంలో నూతనముగా ఏర్పడిన బండపల్లి గ్రామ పంచాయితీకి గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి 20లక్షల వ్యయంతో నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. ఇట్టి గ్రామ పంచాయితీ నిర్మాణం మార్చి 31లోపు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, బండపల్లి సర్పంచ్ రాజేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గ్రామా పెద్దలు కృష్ణారెడ్డి, రాయుడు దేవేందర్‌రెడ్డి, ఆరేపల్లి తిరుపతి, గంజు రమేష్, డి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్‌రావు

వాజేడు ప్రభాతవార్త:

మండల పరిధిలోని ప్రగళ్లపల్లి గ్రామంలో మంగళవారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ములుగు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బడే నాగ జ్యోతితో కలిసి శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్ నిధుల నుండి ప్రగళ్లపల్లి గ్రామానికి మంజూరు అయిన రూ.30లక్షల పనులను వారు ప్రారం భించారు. మండల అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తూ ప్రభుత్వం నుండి అత్యధిక నిధులు తీసుకొని వస్తానని ఎమ్మెల్యే అన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్‌లను గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్యామల శారదా, జెడ్పిటిసి తల్లడి పుష్పలత, సర్పంచ్‌లు పూసం నరేశ్, నాగచంద్ర, జయలక్ష్మి, మేక, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణ రెడ్డి, కళ్యాణ్, బత్తుల శ్రీనివాసరావు, తిరుపతి, ఎంపీటీసీ గొంది రమణరావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ

జనగామ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త :

మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యం లో మంగళవారం జనగామ నియోజక వర్గానికి సంబంధించిన ఆర్థిక పునరావాస పథకం, సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని జనగామ పట్టణంలోని ఆర్ అండ్‌బి అతిథి గృహంలో నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై ఎంపికైన దివ్యాంగులకు రెట్రో మోటర్ ఐజడ్ వెహికల్స్, బ్యాటరీ వీల్‌చైర్, వినికిడి యంత్రాలు, ట్రైసైకిల్, ఆర్థికపునరావాస పథకం కింద చెక్స్‌ను లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, జడ్పీచైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి జట్టి జయంతి, సీడీపీవో రమాదేవి, కౌన్సిలర్లు, జిల్లా దివ్యాంగుల కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేడారం జాతరపై జనగామ కేజీబీవీ విద్యార్థుల స్కిట్

జనగామ రూరల్, జనవరి 30 ప్రభాతవార్త :

జనగామ మండలం చౌడారం గ్రామంలోని కేజీబీవీ విద్యార్థులు మేడారం గిరిజన జాతరకు ఈ సంవత్సరం నిర్వహించే దక్కని జాతీయస్థాయిలో పేరుతెచ్చే విధంగా చేపట్టాల్సిన చర్యల గురించి విద్యార్థుల నమూనా జిల్లా పరిషత్‌ను స్కిట్ ద్వారా నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులందరూ మేడారం వనదేవతల జాతరలో నిర్వహించే పది విభాగాల గురించి చర్చించారు. విద్యార్థులు చర్చించిన అంశాలలో మేడారం జాతరకు సంబంధించి రవాణాసౌకర్యాలు, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రతకు మరుగుదొడ్లు, మూత్రశాలలు, స్నానఘట్టాల శుభ్రత, ప్లాస్టిక్ కవర్ల వినియోగం నిషేధం, చెత్తసేకరణ తరలింపు, దారిలో నీటి లభ్యత, రద్దీ నిర్వహణ, యాత్రికుల ప్రవర్తన అంశాలపై జాతరకు వచ్చే భక్తులందరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. మేడారం వనదేవతలకు ఎంతో ఇష్టమైన బంగారంగా సమర్పించే బెల్లంను భక్తులందరూ వృధా చేయకుండా అనాథాశ్రమాలకు గాని ప్రభుత్వ వసతి గృహాలకు గాని అందించే విధంగా ప్రభుత్వం మేడారంలో వరంగల్‌లో ఘట్టమ్మ గుడివద్ద స్టాల్స్ ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాలకు చెందిన 8, 9వ తరగతికి చెందిన విద్యార్థులు పాల్గొనగా, వారు నిర్వహించిన కార్యక్రమం పట్ల స్పెషలాఫీసర్ డి.రాణి, బయోసైన్స్ టీచర్ ఆర్.శ్రీలత అభినందించారు.

సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

పాలకుర్తి, జనవరి 30 ప్రభాతవార్త :

పాలకుర్తి నియోజకవర్గ కేంనరదంలో బంజారా సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణం గురించి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డిని కొడకండ్ల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సురేష్‌నాయక్, పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్‌నాయక్‌లు రాబోయే సేవాలాల్ మహారాజ్‌జయంతిని అధికారికంగా నిర్వహించి ఆరోజును సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. ఫిబ్రవరి 15న నియోజకవర్గంలో సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించాలని వినతిపత్రం ఎమ్మెల్యేకు అందచేశారు. కార్యక్రమంలో మండల ఎస్టీసెల్ అధ్యక్షులు లావుడ్య భాస్కర్, రవినాయక్, సీతారంనాయక్, సజ్జన్‌నాయకన, రామ్‌నాయక్, శ్రీనివాస్, సురేష్, కిషన్, మహేందర్, హరి, దేవేందర్ పాల్గొన్నారు.

మహాత్ముడి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలి

-జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

జనగామ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త :

మహాత్ముడి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమిష్టిగా కృషిచేయాలని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలో గాంధీచౌక్ కృష్ణాకళామందిర్ చౌరస్తా వద్ద ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ భారతీయుడి హృదయంలో స్వదేశీ, స్వభాష, స్వరాజ్ అనే స్ఫూర్తిని గాంధీ నింపారని, ఆయన ఆలోచనలు ప్రతీ భారతీయుడిలో స్ఫూర్తిని నింపుతాయన్నారు. అందుకుగాను మహాత్ముడి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమిష్టిగా కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేముల సత్యనారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ కె.రాములు, పార్టీ సీనియర్ నాయకులు సర్వల నర్సింగరాజు, మేడ శ్రీనివాస్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, యూత్‌కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్‌యాదవ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పి.నారాయణరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జాఫర్‌షరీఫ్, పాక్స్ వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, కౌన్సిలర్లు వంగాల కళ్యాణి, ముస్త్యాల చందర్, గాదెపాక రాంచందర్, మండలనాయకులు, సర్పంచ్‌లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- పాలకుర్తిలో..:

పాలకుర్తి మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామిగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, గుగ్గిళ్ల ఆదినారాయణ, లావుడ్య భాస్కర్, గాదెపాక భాస్కర్, గోనె మహేందర్‌రెడ్డి, గడ్డం యాకసోమయ్య, ఎండి.నలీం, భూమరంగయ్య, పెనుగొండ రమేష్, నల్లమాస రమేష్, కోల వేణు, సోమశ్రీకాంత్, ముస్క అనిల్, మహేందర్, గణేష్, సుధాకర్, రవి పాల్గొన్నారు.

- దేవరుప్పులలో..:

అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుకు నడిపించిన జాతిపిత మహాత్మాగాంధీ 75వ వర్ధంతిని దేవరుప్పుల మండలకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తిగౌడ్ ఆధ్వర్యంలో మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు అనిల్, ఓడపల్లిరవి, సురేష్, పుల్లయ్య, అబ్బయ్య, శ్రీకాంత్, ఉమేష్, నిఖిల్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- బచ్చన్నపేటలో..:

మండలంలోని ఆలీంపూర్ గ్రామంలో గ్రామసర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, ఎంపీటీసీ ఎండి.మసూద్ ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు మంతపురి రాములు, మండల ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, ఎండి.నజీర్, పెదపాటి కరుణాకర్‌రెడ్డి, పరమేశ్వర్, పాకాల కర్ణాకర్, దాసారం కిష్టయ్య, గ్రామ యువకులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయీబ్రాహ్మణులు

జనగామ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త :

బీహార్ మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత కర్పూరీ ఠాకూర్‌కు అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వడంపట్ల జనగామ జిల్లాకేంద్రంలో ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి నాయీబ్రాహ్మణ జనగామ జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జిల్లెల్ల గణేష్, కొత్తపల్లి అభినాష్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు ఎనలేని సేవలు అందించిన బీసీలకు రిజర్వేషన్ పక్కాగ అమలు చేసి జనులందరి చేత జననాయక్‌గా పేరుగాంచిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత కర్పూరీ ఠాకూర్‌కు భారతప్రభుత్వం దేశంలో అత్యున్నత పురస్కారమైన భారతరత్న ఇవ్వడం దేశంలో ఉన్న నాయీబ్రాహ్మణ సమాజానికి గర్వకారణమన్నారు. ఈసందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోడీ చిప్రటానికి పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి అరిగెల శ్రీరాములు, జిల్లా నాయకులు, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, వీరస్వామి, మల్లేశ్, రాజు, వెంకటస్వామి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దైవభక్తి చాటుకున్న కోడూరు శివకుమార్ గౌడ్

బచ్చన్నపేట, జనవరి 30 ప్రభాతవార్త :

మండలంలోని కొన్నె గ్రామంలో పద్మశాలి ఆరాధ్య దైవం భక్తమార్కండేయ స్వామి ఆలయానికి గ్రామ బీఆర్ఎస్ నాయకులు కోడూరు శివకుమార్‌గౌడ్ కుమారస్వామి విగ్రహాన్ని ఆలయ పూజారి కుందారపు విష్ణుమూర్తికి విరాళంగా అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి తనవంతుగా ఎల్లవేళలా సహకారం అందిస్తానని అన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

జనగామ రూరల్, జనవరి 30 ప్రభాతవార్త :

జనగామ మండలపరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రవీందర్ తెలిపారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులు ఫారం 18ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఓటు నమోదు దరఖాస్తు స్వీకరణ చివరి తేదీ ఫిబ్రవరి 6వ తేదీకాగా, ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన ఫిబ్రవరి 24న అని,అ దేవిధంగా ఫిబ్రవరి 24 నుంచి మార్చి 14వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని, అనంతరం మార్చి 29వ తేదీతోపాటు తుదిజాబితా ఏప్రిల్ 4న విడుల చేస్తామని, ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మండలంలో 2023, నవంబరు 1వ తేదీనాటికి డిగ్రీ పూర్తయిన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు వెంట డిగ్రీ మెమో, ఆధార్‌కార్డు, ఓటర్ ఐడీ కార్డులను గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించుకొని సమర్పించాలన్నారు. ఈ అవకాశం సద్వినియోగించుకుని ప్రతీ పట్టభద్రుడు విధిగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు.

గ్రామపంచాయతీ సభ్యులను సన్మానించిన సర్పంచ్

తరిగొప్పుల, జనవరి 30 ప్రభాతవార్త :

మండలంలోని అక్కరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ అమీర్‌శెట్టి వీరేందర్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సహకరించిన పాలకవర్గ సభ్యులకు గ్రామపంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ జొన్నగోని హరిత సుదర్శన్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించి పాలకవర్గ సిబ్బందికి జ్ఞాపికలను అందచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అరుణ, వార్డుసభ్యులు రాజు, యాదగిరి, శ్రీనివాస్, నవ్య, లావణ్య, కారోబార్ అక్తర్, సీఏ పద్మ, ఎఫ్ఏ ప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలు

నర్సంపేట, జనవరి 30, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మ గాంధీకి మంగళవారం నర్సంపేట కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు.స్వాతంత్ర్య సమర యోధుడు స్వర్గీయ మహాత్మా గాంధీ 76వ వర్ధంతిని పురస్కరించుకొని నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పెండెం రామానంద్, పాలాయి శ్రీనివాస్ ,తక్కళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో హింసకు ఏ మాత్రం తావివ్వకుండా అహింస మార్గం ద్వారా స్వాతంత్ర్యం తీసుకురావడంలో విజయం సాధించిన మహానీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో...

జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలు మండలంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. స్వాతంత్ర్యం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సదయ్య, ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, దోనికమలమ్మ, రాములు, ఈర్యానాయక్, తోట రాము, లక్క విజయ్, మెంతుల రమేష్, కుండె కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

నర్సంపేట,జనవరి 30, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్, తెలంగాణ,వరంగల్ జిల్లా శాఖ పక్షాన మంగళవారం నర్సంపేట సబ్ ట్రెజరీ కార్యాలయంలో 2024 డైరీ,వాల్ క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండర్‌లను ఎటిఓ బెనర్జీ, ఆడిటర్ విష్ణు కుమార్‌లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎటిఓ బెనర్జీ మాట్లాడుతూ తమ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను వెంట వెంటనే పరిష్కారం జరుగుతుందని తెలిపారు. ఇన్కమ్ ట్యాక్స్ విషయంలో సభ్యుల అనుమానాలను నివృత్తి చేశారు. అనంతరం కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు కర్రు సుధీర్ బాబు

అధ్యక్షతన నిర్వహించగా వారు మాట్లాడుతూ పెన్షనర్లకు హెల్త్ కార్డులు, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వర్తింప చేయాలని స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్‌లు వర్తింప చేస్తూ పెన్షనరి మెనిఫిట్స్ కల్పించాలని బకాయి పడ్డ మూడు డిఎలను ప్రకటించాలని, కమ్యూటేషన్ పిరీయడ్‌ను 12 సంలకు తగ్గించాలని పెన్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యన్.సదానందం, ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కేశోజు లక్ష్మయ్య, బ్లూ చిప్ హనుమకొండ మేనేజర్ లింగాల రఘుపతి, ఖిలా వరంగల్ యూనిట్ అధ్యక్షులు నరసింహరాములు, సభ్యులు అంబటి రాజెలు, కక్కెర్ల కృష్ణమూర్తి, అక్కపెల్లి శ్రీనివాస్, కడారు సత్యనారాయణ, అంబారెడ్డి బందెల రామస్వామి, సత్యనారాయణ పాల్గొన్నారు.

కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా మధుసూదన్‌రెడ్డి

చెన్నారావుపేట, జనవరి 30, ప్రభాతవార్త

కాంగ్రెస్ అనుబంధ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా చెన్నారావుపేటకు చెందిన సాదు మధుసూదన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ద్వారా నియామకపు పత్రాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్యగోపాల్‌నాయక్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు కడ్దూరి సంపత్‌రెడ్డిలు ఆయనకు అందించారు. ఈ మేరకు చెన్నారావుపేటలో స్థానికులు మధూసూదన్‌రెడ్డిని శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధంగా ఉన్న కిసాన్‌సెల్ ఎంతో పటిష్టమైందన్నారు. రైతులకు అనుబంధంగా పని చేయడం సంతోషమన్నారు. త్వరలోనే మండల స్థాయి, గ్రామస్థాయిలో కిసాన్ సెల్‌ను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసి పటిష్టం చేస్తామన్నారు. రైతుల పక్షాన నిలిచి వారి సమస్యలు ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డికి, జిల్లా అధ్యక్షుడికి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సీనియర్ నాయకుడికి సన్మానం..

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సొసైటి మాజీ చైర్మన్ సాదు కొమురారెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నాటి నుండి నేటి వరకు పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి చేసిన కృషి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, నాయకులు ఆవుల రాములు, దోని కమలమ్మ, ఈర్యానాయక్, మెంతుల రమేష్, మాచర్ల ఎల్లగౌడ్, లక్కవిజయ్ తదితరులు, గొల్లెపెల్లి మల్లస్వామి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నర్సంపేట, జనవరి 30, ప్రభాతవార్త

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జనవరి 28న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సంపేటలో కలిసి చదువుకున్న విద్యార్థినిలు 37 సంవత్సరాల తరువాత అంత కాకతీయ హరిత హోటల్ బ్యాంకేట్ హాల్‌లో కలుసు కున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకొవడంలో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినోకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అధ్యాపకులు సవన్ మూధుబై చార్యులు తెలుగు అధ్యాపకులు(85 సం.)ను పూర్వ విద్యార్థులు అందరూ కలిసి కాకతీయ హరిత హోటల్ బ్యాంకేట్ హాలులో జరిగిన సమావేశంలో సన్మానించారు.సాయంత్రం వరకు సందడిగా గడిపారు.విద్యాబుద్దులు నేర్పిన గురువును,తోటి మిత్రులను ఆత్మీయంగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకు న్నారు.గురువును శాలువా, మెమోంటోలతో సన్మానించారు.నాటి జ్ఞాపకాలను నెమరువేసుకు న్నారు.ఈ కార్యక్రమంలో మిత్రులందరూ పాల్గొన్నారు.

నర్సంపేట వార్త

ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మనువాద మతోన్మాదం

నర్సంపేట, జనవరి 30, ప్రభాతవార్త

మోడి బిజెపి ప్రభుత్వ పాలనలో దేశ ప్రజాస్వామ్యం, వ్యక్తి స్వేచ్ఛ, హక్కులు పెను ప్రమాదంలో ఉన్నాయని, ఎన్నికల లబ్ధి కోసం ఫాసిజాన్ని రెచ్చగొడుతూ మళ్లీ అధికారాన్ని చేపట్టేందుకు బిజెపి మోడి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సిసిసి) పిలుపు మేరకు ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ముంచుకొస్తున్న మతోన్మాధ మనువాద ముప్పు లౌకిక శక్తుల పాత్ర అనే అంశంపై స్థానిక ఓంకార్ భవన్‌లో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ అధ్యక్షతన జరిగింది. దీనికి విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జాతీయోద్యమ నేత గాంధీజీని చంపిన గాడ్సేను దేశభక్తుడిగా చిత్రీకరిస్తూ భారత ప్రజాస్వామ్యాన్ని బిజెపి మోడి ప్రభుత్వం అపహాస్యం పాలు చేస్తున్నదని భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత రాజ్యాంగాన్ని మనువాద రాజ్యంగంగా మార్చేందుకు ఫాసిజమును పెంచి పోషిస్తున్నదని ఈ క్రమంలో ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన మోడి ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి కార్మిక, కర్షక హక్కులను కాలరాస్తూ దేశ సంపదను ఆదాని అంబానీ లాంటి కార్పొరేష్లు కట్టబెడుతూ వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారాన్ని కాపాడుకునేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని మళ్లీ మోడి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే దేశ ప్రజాస్వామ్యానికే పెను ప్రమాదం వాటిల్లుతుందని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు లౌకిక శక్తులు అప్రమత్తంతో ముందుకు సాగాలని బిజెపి మోడి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐఎఫ్‌డిఐవై రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రవి, ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర బాధ్యులు నాగెల్లి కొమురయ్య, బిఎల్ఎఫ్ వరంగల్ తూర్పు కన్వీనర్ ఐతం నగేషన, ఏఐసిటియు జిల్లా నాయకుడు ఎగ్గెని మల్లికార్జున్, యువజన సంఘం నగర నాయకుడు పరిమళ గోవర్ధన్ రాజు, ఏఐఎఫిడబ్ల్యూ నగర నాయకులు అన్నెబోయిన ప్రేమలత, అంగడి అనూష, ఓరి రేణుక తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై జాగ్రత్తలు పాటించాలి

దుగ్గొండి, జనవరి 30, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ రవీందర్ అన్నారు. మండలంలోని మమ్మదాపురం, మల్లంపల్లి పాఠశాలలో మంగళవారం ఆర్‌బిఎస్‌కే బృందం నర్సంపేట ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో మార్త, మెచ్ఈవో లీల, ఫార్మసిస్టు దివ్య, అన్నపూర్ణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

అంగన్‌వ్వాడి కేంద్రాల్లో అక్షరాభ్యాసం

టేకుమట్ల, జనవరి 30, ప్రభాతవార్త

టేకుమట్ల మండలంలోని రామకృష్ణపూర్ టి గ్రామంలో అంగన్‌వా ్వడి సెంటర్‌లో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరోజ ఆధ్వర్యంలో అంగన్‌వ్వాడి పిల్లలకు అక్షరాభ్యాసం నేర్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరోజ మాట్లాడుతూ పిల్లలందరినీ ఉదయం 9 గంటలకు అంగన్‌వ్వాడి సెంటర్‌కు పంపిచాలి గర్భవతులు, బాలింతలు పదకొండు గంటల సమయంలో అంగన్‌వ్వాడి సెంటర్‌కు పంపించాలి గర్భవతులు, బిలింతలు పదకొండు గంటల సమయంలో అంగన్‌వ్వాడి సెంటర్‌కు చేరుకొని భోజనం చేయాలి ప్రతి నెల ఒకటవ తేదీన పిల్లల బారువులు తీయబడును. పిల్లల ఎదుగుదల వారి యొక్క గ్రోత్ గురించి తల్లిదండ్రులకు వివరించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా అంగన్‌వ్వాడి టీచర్స్ తల్లిదండ్రులు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ హాస్పటల్లో డెలివరీ అయ్యే విధంగా గర్భవతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గునిగంటి మహేందర్, అంగన్‌వ్వాడి టీచర్ వనిత, ఆయా స్వప్న గర్భిణీ బాలింతలు తదితరులు పాల్గోన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ

చిట్యాల, జనవరి 30, ప్రభాతవార్త

మండలకేంద్రానికి చెందిన రాయిని సుమాంజలి, శ్రీకాంత్ దంపతుల కుమార్తెలు మహిత శ్రీ, ఈశాన్వీల కర్ణవేదన కార్యక్రమం మంగళవారం జరిగింది. శుభకార్య కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం చల్లగరిగ గ్రామానికి చెందిన మృతుడు పోషాల ఓదేలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట జిల్లా, మండల నాయకులు చింతల రమేష్, పుల్లూరి సతీష్, జర్నీ యుగంధర్, కన్నెబోయిన అశోక్, పువ్వాటి హరికృష్ణ, గురుకుంట్ల కిరణ్, గొల్లపెల్లి రాజు, మోత్కూరి సంతోష్, కోడెల రాజమల్లు, నందకుమార్, వేణు, వంక శ్రీదేవి, కుమార స్వామి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి అదృశ్యం

గణపురం, జనవరి 30, ప్రభాతవార్త

కుటుంబ కలహాలతో వ్యక్తి అదృశ్యమైన సంఘటన సోమవారం మండలకేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం..గణపురం మండలకేంద్రానికి చెందిన ఆకుల శ్రీనివాస్ కుమారుడు ఆకుల రాజు సోమవారం ఉదయం తమ ఇంట్లో కుటుంబ సమస్యల వల్ల గొడవ కావడంతో ఉదయం ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాత్రికి ఇంటికి రాలేదని తెలిపారు. పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందించలేదని మంగళవారం ఫోన్ అందుబాటులోకి రావడంలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై మచ్చ సాంభమూర్తి మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

-జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సందాని

గణపురం, జనవరి 30, ప్రభాతవార్త

రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సందాని అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ హన్మకొండ వారి సౌజన్యంతో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా నిర్వహించాన రక్తదాన శిబిరంలో భూపాలపల్లి లారీ డ్రైవర్ అసోసియేషన్, చెల్పూర్, గొర్లవేడు ఆటో యూనియన్ డ్రైవర్లు ఇతర సిబ్బంది సుమారు 50మంది పాల్గొని రక్తదానం చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలని సంధాని పేర్కొన్నారు.

మానుకోట పార్లమెంట్ టికెట్ నాకే ఇవ్వాలి

మహబూబాబాద్,జనవరి30,ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీకోసం కష్టపడి ఆహర్నిశలు కృషిచేసిన నాకే మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలని మాజీ కేంద్రమంత్రి పొరిక బలరాంనాయక్ కోరారు. మంగళవారం జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డికి హైద్రాబాద్‌లో తన నివాసంలో సంబందిత ధరఖాస్తును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ అసెంబ్లీ టికెట్ ఆశించానని ఆ సమయంలో పార్టీ పెద్దల ఆదేశాల మేరకు పోటీ నుండి విరమించుకున్నానని అన్నారు. తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం రావడానికి ఎంతో శ్రమించి కష్టపడి పనిచేశానని అన్నారు. అదేవిధంగా మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాదించడంలో కీలకభూమిక పోషించానని అన్నారు. అంతేగాకుండా గతంలో కేంద్రమంత్రిగా పనిచేసిన అనుభవం ఉందని, పార్లమెంట్ పరిధిలో ప్రజలతో సత్సంబందాలు ఉన్నాయని అన్నారు. జిల్లాలో అధికంగా గిరిజనులు ఉన్నారని పార్టీ టికెట్ నాకు కేటాయిస్తే భారీ మెజార్టీతో విజయం సాదిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌పార్టీ ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల ఆశీస్సులు తనకు తప్పకుండా ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అమనగల్ పాఠశాలలో యంగ్‌ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం

మహబూబాబాద్‌రూరల్,జనవరి30,ప్రభాతవార్త

మండలంలోని అమనగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ఉపాధ్యాయుడు బలాష్టి రమేష్ ఆధ్యక్షతన యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రొగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కళ్లెం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిలో మర్రిచెట్టును మదర్‌ట్రీగా భావిస్తారని దానిపై అనేక రకాల జీవరాసులు నివసించి అవి విసర్జించిన మలం ద్వారా రకరకాల విత్తనాలు వెదజల్లబడి దానికింద అనేక రకాల మొక్కలు మొలుస్తాయని అందుకే మర్రిచెట్టును మధర్‌ట్రీగా భావించి పూజలు చేశామన్నారు. నీటి సంరక్షణకు మన ప్రాంతాలలో ఇంకుడు గుంతలు, చెక్‌డ్యాంలు గట్లు నిర్మించి భూగర్భ జలాల నీటిమట్టాన్ని పెంచాలని నీటిని ఆదా చేయకపోతే పంటల ఉత్పత్తికి, త్రాగునీటికి కొరత ఏర్పడి ప్రపంచ దేశాల మద్య నీటికోసం కొట్లాటలు మొదలై మరో ప్రపంచ యుద్దానికి దారితీస్తుందన్నారు. అంతియంగా పరావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం, నీటి సంరక్షణ, నేల సంరక్షణ అనివార్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేశబోయిన వెంకన్న, పి.జనార్ధన్, బాలాజీ, యుగందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్థాయి నుంచి మెరుగైన సేవలందించాలి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

- తొలి జడ్పీ సమావేశానికి హాజరు

భూపాలపల్లి రూరల్, జనవరి 30 ప్రభాతవార్తః

జిల్లా స్థాయిలో పని చేసే వివిధ శాఖల అధికారులు గ్రామ స్థాయి నుంచి మెరుగైన సేవలందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జెడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయం, ఉద్యానవనశాఖ, మత్స్యశాఖ, అటవీశాఖ, ఐసీడీఎస్ శాఖలపై సమీక్షించారు. ఆయా శాఖల్లో అందిస్తున్న కార్యక్రమాలను ఆడిగి తెలుసుకొన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలన్నారు. వ్యవసాయంలో వస్తున్న మార్పులను ఉద్యానవనశాఖ, వ్యవసాయశాఖ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర ప్రసాద్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ, జెడ్పీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి

ములుగుళ్ళపల్లి,జనవరి30,ప్రభాతవార్త :

చత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆరెకుల సంక్షేమ సంఘం మండల కమిటి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వరావు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..చత్రపతి శివాజీ లాంటి మహనీయులు వారు తమ ప్రాణాలను పణంగా పెట్టి తెచ్చిన స్వతంత్రంతోనే నేడు మనం స్వేచ్ఛాయుత వాతవరణంలో జీవనం కొనసాగించటానికి వీలు కలిగిందన్నారు.దేశ సేవకు ప్రాణాలను అంకితం చేసిన వారిని స్మరించుకొని భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు.సబ్బండ వర్గాలకు అండగా ఉంటూ, అను నిత్యం అణగారిన వర్గాల సంక్షేమమే పరమావదిగా పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ యార సూజాత సంజీవ రెడ్డి,జెడ్పిటిసి జోరుక సదయ్య,స్థానిక సర్పంచ్ మోటే దర్మారావు,ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు విరేశం,రాష్ట్ర నాయకులు అంజన్ రావు,మండల అధ్యక్షుడు జమాలపురం లక్ష్మణ్ రావు,ఏడ్డె వెంకటేశ్వరావు వివిద గ్రామాల సర్పంచులు,సంఘం నాయకులు తదితరులు పాల్గోన్నారు.

నిధులు దుర్వినియోగం చేస్తున్న ఎంపిపిపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్,జనవరి30,(ప్రభాతవార్త

గత నాలుగేళ్లుగా మండల పరిషత్ నిధులు దుర్వినియోగం చేస్తున్న ఎంపిపిపై విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపిపి ఎల్బి మల్లయ్య కోరారు. మంగళవారం ఎంపిటిసిలతో కలసి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపిటిసి సభ్యుల సంతకాలు లేకుండా వారిని సంప్రదించకుడా నిధులు వాడుకున్నారన్నారని ఆరోపించారు. గత నాలుగేళ్ల మండల పరిషత్ లావాదేవిలపై పూర్తి విచారణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు రామచంద్రనాయక్, మంగిలాల్, యాకాంబ్రం, రోజా, బద్రి, రామ్‌రెడ్డి, రాంచంద్రమ్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజి వర్ధంతి

మహబూబాబాద్,జనవరి30,(ప్రభాతవార్త

జాతిపిత మహాత్మగాంధీ భారత జాతికి చేసిన సేవలు అనీర్వచనీయం అని టిపిసిసి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్ అన్నారు. మహాత్మగాంధీ 76వ వర్ధంతిని పురస్కరించుకొని మంగలవారం స్థానిక గాంధీపార్కులో గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200సంవత్సరాల బ్రిటిష్ పరిపాలనలో మగ్గిపోయిన భారతజాతి విముక్తి కోసం గాంధీజి ఆహర్నిశలు కృషిచేశారని ఆయన సేవలను కొనియాడారు. అంతటి మహనీయుడు దురదృష్టవశాత్తు దుండగుడి చేతిలో హత్యకు గురికావడం విచారించదగ్గ విషయం అన్నారు. నేడు ప్రపంచ దేశాలు గాంధీ మార్గాన్ని అనుసరిస్తున్నాయని పెర్కొన్నారు. గాంధీజి భారతజాతికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, పట్టణ మాజీ అధ్యక్షుడు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ఎం.డి అరుణ్, డిసిసి అధికార ప్రతినిధి ఆరేంద్ర వెకటేశ్వరచారి, వార్డు కౌన్సిలర్ బుజ్జి వెంకన్న, పోతరాజు రాజు, జిల్లా వడ్డెరసంఘం అధ్యక్షుడు సంపంగి రామచంద్రు, మండల ఎస్టిసెల్ అధ్యక్షుడు నారాయణనాయక్, చరణ్, గుంజె హన్మంతు, నగేష్, ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంనరేందర్‌రెడ్డిని కలసిన ఆర్యవైశ్యసంఘం నాయకులు

మహబూబాబాద్,జనవరి30,(ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య సలహాదారునిగా నియామకమైన మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డిని హైద్రాబాద్‌లో మంగళవారం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాళ్ల లక్ష్మినర్సింహారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సంఘం సభ్యులు బోనగిరి గిరిధర్‌గుప్తా, జంగాల సదాశివుడు తదితరులు ఉన్నారు.

టిటియు క్యాలెండర్ ఆవిష్కరణ

కురవి,జనవరి30,(ప్రభాతవార్త

మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో హెచ్.ఎం వహిద్, టిటియు రాష్ట్ర అధ్యక్షుడు బి.వీరభద్రప్రసాద్‌ల ఆధ్వర్యంలో టిటియు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 317జీవో బాధితుల సమస్యలను పరిష్కరించాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలన్నారు. టెట్ అర్హత లేకుండా ప్రమోషన్‌లు కల్పించాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే జమ చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం నిధులను వెంటనే మంజూరి చేయాలని, పదొవ తరగతి విద్యార్థులకు నిర్వహించే ప్రత్యేక తరగతుల్లో స్నాక్స్ కొరకు ప్రత్యేకంగా నిధులు మంజూరి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, మండల అధ్యక్షుడు దయ్యాల మల్లయ్య, ఉపాధ్యాయులు బత్తిని శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సైన్ పరికరాల బహుకరణ

కురవి,జనవరి30,(ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు రాంబాబు, వీరెందర్‌లు రూ.75వేల విలువ చేసే రసాయనాలు, సైన్స్ పరికరాలు, జీవశాస్త్ర నమూనాలు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం వాహిద్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, ఆర్థికంగా ఉన్నతమైన వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలలకు ఆర్థికంగా విరాళాలు ఇచ్చి పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. జిల్లా సైన్స్ అధికారి అప్పారావు మాట్లాడుతూ సైన్స్ పరికరాలు, రసాయనాల ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, గుణాత్మకమైన విద్యను అందించడానికి సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ సందర్భంగా సైన్స్ పరికరాలు అందజేసిన పూర్వ విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, విజయలక్ష్మి, శ్యామలదేవి, మల్లిఖార్జున్, ప్రభాకర్, అనిత తదితరులు పాల్గొన్నారు.

గుండ్రాతిమడుగులో గ్రామ పాలకవర్గం వీడ్కోలు సమావేశం

కురవి,జనవరి30,(ప్రభాతవార్త

గత ఐదు సంవత్సరాల క్రితం పదవులు చేపట్టిన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల పదవికాలం నేటితో ముగుస్తున్నందున మండలంలోని గుండ్రాతిమడుగులో మంగళవారం పాలకవర్గం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి హాజరై సర్పంచ్ జంగిలి ప్రసాద్, వార్డు సభ్యులు రాంబాబు, భవానిఉపేందర్, వెంకటలక్ష్మి, జాఫర్‌ఖాన్, వీరమ్మ, మల్లేశ్వరి, రాజు, వసంత, కార్యదర్శి రాము లను శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పరిచామన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యావతిరాథోడ్, జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డిల సహకారంతో రూ. కోటిరూపాయలతో సీసీరోడ్లు, సైడ్‌కాలువలు, సోలార్‌లైట్‌లు, బిటి రోడ్లను తదితర అనేక అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాల పాటు సహకరించిన వార్డు సబ్యులకు, ప్రజలకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, పత్తివెంకన్న, బస్వ శ్రీను, రామన్న, ఉపేందర్, ఉమాశంకర్, సురేష్, వెంకటాచారి, నాగేష్, సందీప్, పాఠశాల హెచ్.ఎం, సిబ్బంది జానయ్య, రాఘవేందర్, యాదగిరి, బిక్షపతి, అంగన్వాడి టీచర్లు సులోచన, జ్యోతి, రాజేశ్వరి, టిఎ రాంబాబు, నరేష్, గ్రామ యువకులు లక్ష్మణ్, నాగేష్, కార్తీక్, అఖిల్, నిఖిల్, అక్షయ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

→

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

మహాత్మగాంధీ ఆదర్శప్రాయుడు

మరిపెడ,జనవరి30,(ప్రభాతవార్త

మహాత్మగాంధీజి ఆదర్శప్రాయుడని నేటి కాలంలో యువత అతన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని వాసవిక్లబ్ మండల అధ్యక్షుడు గర్రెపల్లి వెంకన్న అన్నారు. మంగళవారం మరిపెడ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మహాత్మగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజి, సరస్వతిదేవి విగ్రహాలను ఆవిష్కరించారు. విద్యార్థిని విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. విగ్రహాల దాతలు దారం నాగేశ్వర్‌రావు(మిల్), మేడి బిక్షమయ్య(కోదాడ)వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ జిల్లా 101ఎ గవర్నర్ గంపా సాంబమూర్తి, ట్రెజరర్ పబ్బతి నాగభూషణం, సెక్రటరి ఉల్లి విజయ్‌కుమార్, ట్రెజరర్ వంగవీటి కిరణ్, వనితక్లబ్ అధ్యక్షురాలు గర్రెపల్లి మంజులాదేవి, ఉల్లి సునిత, వంగవీటి జ్యోతి, వాసవి క్లబ్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల నాగేశ్వర్‌రావు, రీజినల్ చైర్మన్ వంగవీటి భద్రయ్య, దారం నాగేశ్వర్‌రావు, బోనగిరి సురేష్, భరత్, శ్రీనివాస్, ఉల్లి శ్రీనివాస్, రాంబాబు, నాగయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలి

మరిపెడ,జనవరి30,(ప్రభాతవార్త

అంగన్వాడి కేంద్రాలలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి కె.శిరీష అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటి పరిధిలో సీతారాంపురం 1 అంగన్వాడి సెంటర్, చోక్లాతండా, కస్నాతండాలలో అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రి స్కూల్ పిల్లల, ఉపాధ్యాయుల హాజరు పట్టిక, గ్రోత్ రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్వహకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, అంగన్వాడి సెంటర్‌లోనె భోజనం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు ఉండే విధంగా చూడాలన్నారు. ప్రీస్కూల్ పిల్లలకు ఆట పాటలతో పాటు విద్యను నేర్పించే బాధ్యత అంగన్వాడి టీచర్లపై ఉందన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీలో మరిపెడ సూపర్‌వైజర్ వి.రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్లు కొంపెల్లి రేణుక, రాధ, పుల్లమ్మ, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల దొంగతనం కేసులో 4గురు అరెస్టు

నర్సింహులపేట, జనవరి 30, ప్రభాతవార్త

గొర్రెలను దొంగతనం చేసిన కేసులో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తొర్రూరు సిఐ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....వంతడుపల తండాకు చెందిన ధరావత్ రూప్‌సింగ్ ఇంటిముందట కట్టేసిన మేఖపోతుని ఎవ్వరో గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్ళారని స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారన్నారు.ఈ క్రమంలో నర్సింహులపేట ఎస్సై జయపురం ఎక్సురోడ్డు వద్ద తనిఖీ నిర్వహిస్తుండగా,అటొలో గొర్రెలు,మేఖలను వేసుకుని వెళ్తున్న ఆటొలో ఉన్న వ్యక్తులను విచారించగా తడపడ్తూ పొంతనలేని సమాధానం చెప్తుంగా అనుమానం వచ్చిన పోలీసులు అందులో నలుగురు వ్యక్తులు తాము దొంగతనంగా అటొలో గొర్రెలు,మేఖలను

తీసుకొచ్చినామని సమాధానం చెప్పారన్నారు. గత కొంత కాలంగా వీరు మరిపెడ,నర్సింహులపేట,తొర్రూరు మండలాల్లో ఇంటిముందు కట్టేసిన గొర్రెలు,మేఖలను దొంగతనం చేసినట్లు తెలిపారు.దొంగతనం చేసిన నలుగురు వ్యక్తులు భూక్య హరికృష్ణ, గుగులోతు గణేష్,గుగులోతు సుమన్,గుగులోతు కళ్యాణ్‌లను అరెస్టు చేయడంతోపాటు వారి వద్దనుండి రూ.50 వేల విలువైన 05మేఖలు,04 గొర్రెలను,దొంగతనానికి ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనపర్చిన ఏఎస్ఐ వెంకన్న, ఎచ్‌సీ సంతోష్, ఎచ్‌సి వెంకన్న, పోలీసులు శ్రీను,రమేష్‌లను తొర్రూరు డిఎస్పీ వెంకటేశ్వరబాబు,సిఐ సత్యనారాయణలను అభినందించారు.

తొర్రూరు వార్త

జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులుగా కృష్ణమాచార్యులు

ఇనుగుర్తి, జనవరి 30, ప్రభాతవార్త

జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులుగా మూడవసారి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మినర్సింహాస్వామి ఆలయ ఆర్చకులు తిరునగరి కృష్ణమాచార్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఆర్చక సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు.

జడ్పిఎస్ఎస్‌లో స్వయం పాలన దినొత్సవం

ఇనుగుర్తి, జనవరి 30, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జడ్పిఎస్ఎస్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించు కున్నట్లు పాఠశాల ఎచ్ఎం రూపారాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థిని,విద్యార్థులు చక్కని ప్రతిభ కనపర్చారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారివారి అనుభవాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎంగా రమేష్, ఎంఈఓగా సింధూజ,డిఈఓగా లక్ష్మిప్రసన్న,డిఈఓగా సౌమ్యలు వ్యవహరించగా 36మంది ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. పాఠశాల పిఈటి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ 76వ వర్ధంతి

నెల్లికుదురు(చిన్నగూడురు),జనవరి 30, ప్రభాతవార్త

బ్రిటీష్ పాలననుండి భారతదేశాన్ని విముక్తి చేసిన మహాత్ముడు కరమ్‌చంద్ మహాత్మాగాంధీ అని ఎంపిడిఓ శ్యాం సుందర్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మహాత్మాగాంధీ 76వ వర్ధంతిని పురష్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి,ఘననివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామరావు,స్థానిక సర్పంచ్ కొమ్ము మల్లయ్య, జూనియర్ అసిస్టెంట్ వెంకన్న,శంకర్‌నారాయణ,లలిత,వెంకన్న,పాష. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మండలపార్టీ అధ్యక్షున్ని పరామర్శించిన నాయకులు

పెద్దవంగర,జనవరి30,ప్రభాతవార్త

మండలకేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ గత కొన్ని రోజులుగా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా మండల బిసి సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వారి నివాసంలో యెగ క్షేమాలు గురించి తెలుసుకొని తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, పట్టణ అధ్యక్షుడు అనపురం వినోద్‌గౌడ్, చిట్యాల యూత్ అధ్యక్షుడు మొగలగాని రజనికాంత్, సోషలమీడియా కోఆర్డినేటర్ నారబోయిన రామ్‌చరణ్‌తేజ్, కొయ్యడి ముఖేష్‌గౌడ్, వల్లపు అరుణ్‌కుమార్, శ్రీకాంత్, రాకేష్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

ఎన్‌వైకెఎస్ అడ్వయిజరీ కమిటీ సభ్యునిగా చింత సృజన్‌కుమార్

దేవరుప్పుల, జనవరి 30 ప్రభాతవార్త :

నెహ్రూ యువకేంద్రం(ఎన్‌వైకెఎస్) అడ్వయిజర్ కమిటీ సభ్యునిగా బీజేపీ జనగామ జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్‌కుమార్‌ను కేంద్ర ప్రభుత్వ యూత్ అండ్‌స్పోర్ట్స్ మంత్రివర్యులు అనురాగ్ సింగ్ ఠాకూర్ నియమించారు. ఈసందర్భంగా సృజన్‌కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్ల అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్‌రెడ్డికి, సహకరించిన పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

గొర్ల మేకల పెంపకందారుల క్యాలెండర్ ఆవిష్కరణ

దేవరుప్పుల, జనవరి 30 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలకేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో గొర్ల మేకల పెంపకం దారుల మండల అధ్యక్షుడు భూమండ్ల కుమార్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను దేవరుప్పుల ఎస్ఐ శ్రవణ్‌కుమార్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తిగౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గొల్లకురుమ నాయకులు తోటకూరి పాండు కృష్ణ, సుడిగెల హనుమంతు, మరాటి మల్లేశ్, తోటకూరి కృష్ణయ్య, దావెర అనిల్, దూదిమెట్ల సోమలింగం, జక్కుల గంగరాజు, కుమార్, ఉపసర్పంచ్ మరాటి కృష్ణ, దూడల రాజు, కాసాని రాజు, ఎల్లబోయిన భిక్షపతి, నవీన్, మరసాని శ్రీను, కాసాని బుచ్చయ్య, మరాటి మల్లేశ్, పెద్దకురుమ మరాటికిష్ణ, ఎల్లబోయిన నగేష్ పాల్గొన్నారు.

ఇస్లావత్ తండాలో వీడ్కొలు సభ

మహబూబాబాద్‌రూరల్,జనవరి30,ప్రభాతవార్త

గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల పదవికాలం ముగుస్తున్నందున మంగళవారం మండలంలోని ఇస్లావత్‌తండాలో వీడ్కొలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బోడ లక్ష్మణ్‌నాయక్‌ను, వార్డు సభ్యులను ప్రజలు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన జెడ్పికోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ గ్రామ ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడ్వకేట్ దర్శనం రామకృష్ణ, ఇనుగుర్తి సుధాకర్, లెక్చరర్ బానోత్ రత్తిరాం, ఆంగోతు చందులాల్, మంద శశికుమార్, భూక్య వీరన్న, పొన్నాల యుగందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి షకీల్‌అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

దూపదీప నైవేద్య కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

మరిపెడ,జనవరి30,ప్రభాతవార్త

మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో మంగళవారం జిల్లా దూపదీప నైవేద్య సంఘం నూతన జిల్లా కార్యవర్గ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా కృష్ణమాచార్యులు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసచారి, రఘురాంశర్మ, ప్రధాన కార్యదర్శిగా లింగోజు వెంకటేశ్వరచారి, గౌరవ సలహాదారులుగా సముద్రాల లక్ష్మినర్సింహాచార్యులు, ప్రచార కార్యదర్శిగా సాయికుమార్‌లను ఎన్నుకున్నారు.

అధికారులు అంకితభావంతో పనిచేయాలి

రఘునాథపల్లి, జనవరి 30 ప్రభాతవార్త :

గ్రామాల్లో నెలకొన్న పలుసమస్యలను పరిష్కరించేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఎంపీపీ మేకల వరలక్ష్మీ అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో మంగళవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రశ్నోత్తరాల సమయంలో వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్‌రెడ్డి నివేదికను చదివి వినిపిస్తుండగా సభ్యులు రైతుబంధు డబ్బులు ఇప్పటివరకు ఎందుకు రైతుల ఖాతాల్లో జమకావడం లేదని అడిగారు. బాంజీపేట ఎంపీటీసీ రచ్చసోమనాథ్ గ్రామంలో ఎల్జీలైన్ వైర్లు కిందికి వేలాడుతూన్నయని, మరికొన్ని కాలనీల్లో విద్యుత్‌స్తంభాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కొత్తగా బోరులు వేసుకొన్న రైతులనుంచి డీడీలు తీసుకుని వారికి విద్యుత్ ఇవ్వడంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సభ దృష్టికి తీసుకాగా ఎంపీపీ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని ఏఈ రాహుల్‌ను ఆదేశించారు. మండలకేంద్రంలోని అండర్‌పాస్ నుంచి కంచనపల్లికి వెళ్లే బీటీరోడ్డుపై వర్షం నీళ్లు ఆగడం ద్వారా ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్‌ల ఫోరం జిల్ల అధ్యక్షులు పోకల శివకుమార్ అధికారులను నిలదీశారు. దీంతో అధికారులు స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని ఆర్ అండ్ బి అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం పదవీకాలం ముగుస్తున్న సర్పంచ్‌లను, ఎంపీపీ అధికారులు శాలువాలు కప్పి సత్కరించారు. ఎంపీడీవో హుషేం, తహసీల్దార్ యుగేందర్, వైస్ఎంపీపీ రంగమ్మ, ఏఈలు లక్ష్మీపతి, ఏపీఎం సారయ్య, ఎస్ఐ రఘుపతి, పశువైద్యాధికారి అశోక్‌రెడ్డి, కొయ్యడ మల్లేశ్, ముప్పిడి శ్రీధర్, ఎంపీటీసీలు అల్లిబిల్లి క్రిష్ణ, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేలా బిజెపి పాలన

కేసముద్రం, జనవరి 30, ప్రభాతవార్త

రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా దేశంలో బిజెపి పాలన కొనసాగుతున్నదని సిపిఎం అనుబంధ రైతుసంఘ జిల్లా నాయకుడు బొబ్బల యాకుబ్‌రెడ్డి ఆరోపించారు. కేసముద్రం వ్యవసాయమార్కెట్ ప్రాంగణంలో ఎంసిపిఐయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'ముంచుకొస్తున్న మనువాద ప్రమాదం-భారత దేశంలో లౌకిక శక్తుల పాత్ర' అనే అంశంపై మంగళవారం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో సెక్యులర్, లౌకిక వాదులను చైతన్యం చేస్తున్న జర్నలిస్టులు హత్యగావింపబడ్డారని ఆవేదన వ్యక్తం చేసారు. రాజ్యాంగ రచనకు ముందు ఉన్న మనువాదాన్ని అమలు చేయడం కొరకు బిజెపి కుయుక్తులు పన్నుతున్నదన్నారు. మనువాద విధానానికి వ్యతిరేకంగా ప్రజలు

చైతన్యవంతులు కావాలని కోరారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులు బలహీన పడిపోవడంతో మనువాదం పెరిగిందన్నారు. కమ్యూనిస్టుల బలపడాల్సిన అవసరాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్నతో పాటు నూకల ఉపేందర్, మొడెం వెంకటేశ్వర్లు, బండెల వీరస్వామి, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు వల్లందాస్ రవి, బిజి జాక్ మండల అధ్యఓడు కొలిపాక వెంకన్న, మేర సంఘం, మాలమహానాడు మండల అధ్యక్షులు రాయబరపు హరికిషన్, ప్రేమ్‌కుమార్‌లతో పాటూర్ శ్రీనివాస్‌చ సోమారపు యాకయ్య, వేల్పుల వెంకన్న పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో క్యాలండర్ ఆవిష్కరణ

కేసముద్రం, జనవరి 30, ప్రభాతవార్త

కేసముద్రంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర ఆధ్యాత్మిక క్యాలండర్‌ను స్థానిక ఆలయ కమిటీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులతో కలిసి జెడ్పీ సిఇఓ రమాదేవి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఇఓ రమాదేవి, ఆలయ నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఎంపిపి ఎస్ వెంకటస్వామిలు మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో స్వామివారి క్యాలండర్ ఆవిష్కరణ ఆనందదాయకమన్నారు. క్యాలండర్ చూసిన ప్రతి ఒక్కరికి భక్తిభావం తొణికిసలాడే విధంగా క్యాలండర్‌ను రూపొందించి అందించిన సమ్మగౌడ్ ఫౌండేషన్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆవిష్కరణకు ముందు ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్యగౌడ్ తన సోదరులతో కలిసి నూతన క్యాలండర్‌లు ఆలయంలో ఉంచి వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, ఎపిఎం రాజీర్, ఏఓ వెంకన్న, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఓలం మురళి, కార్యదర్శి బచ్చు పరమేశ్వర్, కొయ్యగూరి యాకుబ్‌రెడ్డి, ధర్మకర్త వద్దిరాజు దేవేందర్, మాజీ టిపిసిసిమెంబర్ దస్రునాయక్, మాజీ జెడ్పీటీసి కదిర సురేందర్, సాంబయ్య, దయాకర్, ప్రవీణ్, అశోక్, నరసయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, రమేష్, శివకుమార్‌లతో పాటు పలువురు సర్పంచ్‌లు, మహిళా ఉద్యోగులు మొత్తం నాలుగు వందల మంది పాల్గొన్నారు.

గూడూరులో మహాత్ముడి వర్ధంతి

గూడూరు, జనవరి 30, ప్రభాతవార్త

గూడూరు మండల కేంద్రంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న గాంధీ విగ్రహం వద్ద వేరువేరుగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పలువురు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొండూరు ఉమామహేశ్వర్, జూలూరు శ్రీనివాస్‌లతో పాటు దొడ్డ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కూడా మహాత్ముడి విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఆ పార్టీనాయకులు పలువురు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నినదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి కొమ్మాలు, యూత్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధులతో పాటు ఎడ్ల నరేష్‌రెడ్డి, ఎలమందల శ్రీనివాస్, ఎండి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లను సన్మానించిన ఎంపిపి

గంగారం, జనవరి 30, ప్రభాతవార్త

తమ పదవీ కాలం ముగించుకుంటున్న మండలంలోని పలువురు సర్పంచ్‌లను ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈమేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెడ్పీటీసి ఈసం రమతో కలిసి మండలానికి చెందిన 12 మంది సర్పంచ్‌లకు శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపిపి మూడిగ వీరభద్ర పోతయ్య, ఎంపిడిఓ అపర్ణ, ఎంపిఓ సత్యనారాయణ, పాల్గొన్నారు.

కుక్కల స్వైర విహారంతో పలువురికి గాయాలు

కేసముద్రం రూరల్, జనవరి 30,ప్రభాతవార్త

మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో కుక్కల స్వైర విహారంతో పలువురికి గాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామంలో కొన్ని రోజులుగా వీదికుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ అనేకమందిని గాయపరుస్తున్నాయన్నారు. గ్రామానికి చెందిన గౌండ్ల కొమురయ్య, కొమిరె అనిల్, మాజీ సర్పంచ్ కందుకూరి దాసులను ఒక్కరోజే గాయపర్చడంతో గ్రామస్థులు తీవ్ర భయాందోళన గురయ్యారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు వారు తెలిపారు. ఇటీవల కుక్కకాటు సంఘటనలు అనేకం జరిగాయని జిల్లా అధికారులు స్పందించి వీదికుక్కలను అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

హ్యూమన్‌రైట్స్ సేవలు అభినందనీయం

కేసముద్రం, జనవరి 30, ప్రభాతవార్త

హ్యూమన్ రైట్స్ సేవలు అభినందనీయమని, ప్రతి పౌరుడు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. హ్యూమన్‌రైట్స్ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను మంగళవారం స్థానిక మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి పలు సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలుగా కాకుండా ఉన్నత చదువులు చదువుకొని చట్టాలు, పౌర హక్కులపై ప్రతి ఒక్కరిని చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్‌రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్, కొనకటి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా వైస్‌ప్రసిడెంట్ అంబటి మహేందర్‌రెడ్డి, తరాల వీరేష్, అల్లం నాగేశ్వర్‌రావు, మిట్టగడుపుల యాకన్న, రైతులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

టిఎస్‌యుటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

గూడూరు, జనవరి 30, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) గూడూరు మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నికను మంగళవారం స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా బత్తుల శ్రీనివాస్, తేజావత్ రవీందర్‌లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పిండి అనిల్‌కుమార్, అజ్మీర వనజ, కార్యదర్శులుగా దబ్బకట్ట రమేష్, దేవేందర్, రాజు, శ్రీలత, సాధికా సుల్తానా, ఆలూరి విలియం, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా స్వామినాథన్, భాగ్యలక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ధనసరి రమేష్ పర్యవేక్షణలో ప్రక్రియ నిర్వహించారు.

గూడూరులో నేడు ఎమ్మెల్యే పర్యటన

గూడూరు, జనవరి 30, ప్రభాతవార్త

మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఈనెల 31న గూడూరు మండలంలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్‌పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. పర్యటనలో భాగంగా మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెం(కోయగూడెం)లో ఐటిడిఎ ఆధ్వర్యంలో ఎన్‌హెచ్‌ఎం పథకం కింద రూ.16 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన వైద్యఆరోగ్యశాఖ సబ్‌సెంటర్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడనున్నారు. అనంతరం గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మురళీనాయక్ పాల్గొననున్నారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో మండల పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొననున్నట్లు తెలిసింది.

మాదక ద్రవ్యాల నిర్మూలనకు పకడ్బంది చర్యలు

మొదటి పేజి తరువాయి

పనిచేయాలని సూచిం చారు. మాదక ద్రవ్యాల వాడకం నిర్మూ లనలో విద్యాశాఖ కీకలపాత్ర పోషించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థల పరిసరాల్లో గల దుకాణాల్లో తని ఖీలు నిర్వహించాలని, మాదకద్రవ్యాలు వాడే విద్యా ర్థులను గుర్తించి వారికి, వారి తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ అందజేయాలని తెలిపారు. సమా వేశంలో పాల్గొన్న అదనపు ఎస్పీ ఏ.నరేష్ కుమార్ మాట్లాడుతూ..ఈమసంలో 5గం జాయి కేసులు బుక్ చేసి 4కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని 9మంది నింది తులను అరెస్ట్ చేశామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి కళశాలలో మాదక ద్రవ్యాల వ్యతిరేఖ కమిటీలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి హట్‌స్పాట్‌లను

గుర్తిం చాలని, గంజాయి వాడుతున్నవారి, సరఫరా చేస్తున్న వారి సమాచారాన్ని ప్రజలు సైతం సమీప పోలీసులకు లేదా ఎక్సైజ్ అధికారులకు అంద జేయాలని కోరారు. జిల్లాలో ఎక్సైజ్, పోలీసు శాఖ సమన్వయంతో సర్వేలెన్స్ బృం దాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నామని తెలిపారు. ఈసమావేశంలో డిపిఆర్ఓ వి.శ్రీధర్, డిఏఓ విజయ భాస్కర్, అటవీ, ఎక్సైజ్, విద్యా, పోలీస్ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీగిపోయిన అవిశ్వాసం

-మూకుమ్మడిగా పార్టీకి రాజీనామా చేసిన కౌన్సిలర్లు

నర్సంపేట, జనవరి 30, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటిలో చైర్మన్ గుంటి రజిని కిషన్‌పై సొంత పార్టీ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మాణం ఎట్టకేలకు వీగిపోయింది. దీంతో ఆ పార్టీకి చెందిన 14మంది కౌన్సిలర్లతో వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డితో పాటు మరో 13మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు విలేకరుల సమావేశంలో చెప్పారు. మున్సిపాలిటిలో 24మంది కౌన్సిలర్లు ఉండగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన 18 మందికి కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో చైర్మన్‌గా గుంటి రజిని కిషన్ వైస్ చైర్మన్‌గా మునిగాల వెంకటరెడ్డిలు గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్నారు. ఇటీవల కాలంలో చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టేం దుకు 14మంది కౌన్సిలర్లు నిర్ణయించుకొని జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాసం పెడుతున్నట్లు లేఖను అంద జేశారు. దీంతో ఈనెల 30న బల నిరుపణ చేసుకోవాలని చైర్మన్‌కు ఆదేశాలు జారీ చేస్తూ ప్రత్యేక సమావేశాన్ని ప్రక టించారు. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారిగా వ్యవ హరించిన ఆర్డీవో కృష్ణవేణి మంగళ వారం ఉదయం 10గంటలకు ప్రత్యేక సమా వేశాన్ని ఏర్పాటు చేసి చైర్మన్ పదవిపై బల నిరూపణ చేసుకోవాలని సమ యాన్ని కేటా యించారు. ఈ సమావేశానికి ఎవరు హాజరు కాకపోవడంతో మధ్యాహ్నం 2

గంట లకు హాజరు కావాలని మరో అవకా శాన్ని ఇచ్చారు. అయినప్పటికి అవి శ్వాసం పెట్టిన సభ్యులు సమావేశానికి హాజరుకా కపోవ డంతో 3గంటల తర్వాత ఎన్నికల అధికారి కృష్ణవేణి విలేకరులతో మాట్లా డుతూ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టి నందున అవిశ్వాసాన్ని ఎత్తివే యాలంటే ఎక్స్‌అఫిషి యోఓటు (ఎమ్మెల్యే ఓటు)తో పాటు 25 మంది సభ్యులు ఉండగా వీరిలో 17మంది సభ్యులు హాజరుకావాల్సి ఉంద న్నారు. సమావేశానికి ఎవరు హాజరుకానందున అవిశ్వాసం వీగి పోయినట్లు తెలిపారు. ఇట్టి సమా చారాన్ని జిల్లా కలెక్టర్‌కు పంపనున్నట్లు తెలి పారు. ఎట్టకేలకు చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం వీగి పోవడంతో నర్సంపేటలో రాజకీయపరమైన ఆందోళనకు

ముగింపు పలికింది.

-బిఆర్ఎస్ పార్టీకి 14మంది కౌన్సిలర్లు రాజీనామా....

ఇదిలా ఉండగా అవిశ్వాసం హైడ్రామాతో జరిగిన పరిణామాల దృష్ట్యా బిఆర్ఎస్ పార్టీకి చెందిన 14మంది కౌన్సిలర్లు పార్టీకి రాజీనామా చేస్తు న్నట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ముగినాల వెంకటరెడ్డి మాట్లాడుతూ చైర్మన్ గుంటి రజిని కిషన్ అసమర్థత వల్ల తాము అవిశ్వాసాన్ని పెట్టా మన్నారు. పట్టణాభివృద్ధిపై ఎలాంటి శ్రద్ద చూపక పోవడం, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సైతం తమ సమస్యలు పట్టించుకోక పోవడం వల్ల మనస్థాపానికి గురై పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. నాలుగేండ్ల కాలంలో ఒక్కో వార్డుకు కేవలం 8.5లక్షల నిధులు మాత్రమే మంజూరి అయ్యాయని వార్డులలో ఎలాంటి అభివృద్ధి చేయలేక పోయా మన్నారు. ఇదిలా ఉండగా 16వ వార్డు కౌన్సిలర్ వేల్పుగొండ పద్మ రాజులు మాత్రం తాము టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం లేదంటూ ఒక ప్రకటనలో తెలియజేయడం పలువురు విస్మయానికి గురిచేస్తుంది.

పార్లమెంట్ ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ కే.వెంకటేశ్వర్లు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో సెక్టోరియల్ అధి కారులు సమర్థవంతంగా విధులు నిర్వ హించా లని జిల్లా అదనపు కలెక్టర్ కే.వెంక టేశ్వర్లు అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో 108అసెంబ్లీ సెగ్మెంట్‌కు చెందిన సెక్టోరియల్ అధికా రులతో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఏప్రిల్ నెలలో కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉటం ఉందని,

కావున సెక్టోరియల్ అధికారులు వారి వారి రూట్లను పరిశీలించుకోవాలని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలలో భూపాలపల్లి నియోజక వర్గంలో 29సెక్టార్‌లలో 32మంది సెక్టో రియల్ అధికారులు 317పోలింగ్ కేంద్రాల ద్వారా పోలింగ్ నిర్వహించడం జరిగిందని, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్ల మెంటు ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెక్టోరియల్ అధికారులు విధులు నిర్వహించాలని తెలిపారు. సెక్టోరియల్ అధికారులు వారివారి సెక్టార్ లలోని బిఎల్ఓలు, బిఎల్ఓ సూపర్ వైజర్‌లు, తాసీల్దార్‌లు, ఎంపిడిఓలను సమ న్వయ పరుచు కుంటూ పార్లమెంటు ఎన్నికలను విజయవంతం చేయా లన్నారు. ఆధునాతన టెక్నాలజీ గల యం3 ఈవీఎం మిషన్‌ల ద్వారా పోలింగ్ నిర్వహించడం జరుగు తుందని, ప్రతి పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమె రాలు, వెబ్ కాస్టింగ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరుగు తుందని, జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు విజయ వంతంగా పూర్తి అవ్వడానికి సెక్టోరియల్ అధికారులు కృషి చేయాలని పేర్కో న్నారు. ఈసమావేశంలో ఆర్‌డిఓ రమాదేవి, సెక్టోరియల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

టిఎస్‌మిస్సా క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క

ములుగు, జనవరి 30, ప్రభాతవార్త :

తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీసు అసోసియేన్ క్యాలెండర్ 2024 ను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క హైదరాబాద్‌లోని సచివాలయంలోని తన చాంబర్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనార్టీ ఉద్యోగుల సమస్య పరిష్కా రానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్డీ. ఫరూక్ అహ్మద్, నాయకులు ఎమ్డీ. తౌఫిక్ ఉర్ రహమాన్, రాష్ట్ర కార్యదర్శి ఎమ్డీ. సర్వర్ అహ్మద్, రాజ్ మహ్మద్, ప్రొఫెసర్ రమేష్, రిజిస్ట్రార్ పిఎస్ రాములు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను సాకారం చేయాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను సాకారం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యా లయంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, 2నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ఎంతోమంది మహా నీయుల త్యాగఫలమే స్వాతంత్రమని కొనియాడారు. స్వాతంత్ర ఉద్య మంలో ఆయుధం లేకుండా పోరాటం చేసిన గొప్ప వ్యక్తి గాంధీ అని పేర్కో న్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, వర్టికల్ డిఎస్పీ నారాయణ నాయక్, జిల్లా పోలీసు కార్యాలయ ఏఓ వసీం ఫర్జానా, డిపిఓ సూపరిండెంట్ సోఫియా సుల్తానా, సిసి ప్రదీప్ కుమార్, డిసిఆర్‌బి ఇన్స్ పెక్టర్ రాజేశ్వర్ రావు, రిజర్వు ఇన్స్ పెక్టర్‌లు కిరణ్, శ్రీకాంత్, నగేష్, రత్నం, పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీజి చూపిన మార్గం అనుసరణీయం

మొదటి పేజి తరువాయి

స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మగాంధీజి చూపిన మార్గం అనుసరణీయం అని నేటి యువత ఆ మార్గంలో నడువాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గాంధీజి వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రెండునిమిషాలు మౌనం పాటించారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం జనవరి30న గాంధీజి వర్ధంతిని నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వతంత్ర్య పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణ ాలను ఫనంగా పెట్టి అమరులై త్యాగధనులుగా నిలిచారన్నారు. వారి త్యాగా లను స్మరిస్తూ భావి తరాలకు తెలియజేయడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సవ్, డేవిడ్, ఏవో వెంకటరమణ, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా అధికారులు తది తరులు పాల్గొన్నారు.

జాతిపితకు నివాళులు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా సమీకృత కార్యాల యంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య జాతిపితకు నివాళులు సమర్పించారు. అమరవీరుల సంస్మ రణ దినోత్స వం సందర్భంగా దేశంకోసం ప్రాణాలర్పించి అమరులైన అమర వీరుల స్మృత్యర్థం రెండునిముషాలు మౌనం పాటించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహా నీయులు దేశంకోసం చేసిన త్యాగాలను భావితరాలకు తెలియ చేయడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, ఏవో రవీందర్, సీపీఓ ఇస్మాయిల్, డీఈవో కె.రాము, డీఐఈవో శ్రీనివాస్, ఆర్డీవో మురళీకృష్ణ, డీడబ్ల్యూఓ జె.జయంతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్యాల పాఠశాలల అవగాహన సదస్సు

మహబూబాబాద్‌రూరల్,జనవరి30,(ప్రభాతవార్త

మండలంలోని రెడ్యాల ఆశ్రమ పాఠశాలలో వంట పద్ధతులు, ఆహార భద్రతపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా డిడి ఎర్రయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4వ తరగతి ఉద్యోగులకు వంట పద్ధతుల గురించి వివరించారు. అనంతరం ఇటీవల జరిగిన ఖోఖో జాతీయస్థాయి క్రీడలో ప్రతిభ కనబర్చి సెలెక్ట్ అయిన సందర్భంగా ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల 10వ తరగతి విద్యార్థి జె.పండును శాలువాతో సత్కరించి అభినందించారు. అదేవిధంగా కురవి పాఠశాల నుండి బి.నందిని కూడా ఎంపికైనట్లు ఆయన తెలిపారు. అనంతరం జిల్లా స్పోర్ట్స్ అధికారి మోహన్‌నాయక్‌ను అభినందించారు. ఈ

కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, ఈరులాల్, సత్యవతి, భాస్కర్, వెంకట్‌రెడ్డి, హీరాసింగ్, వెంకన్న, రాంమూర్తి, కాంతారావు, సదర్, కిషన్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై
రాజీలేని పోరాటాలకు సిద్ధం : ప్రజాపంథా

21 కుటుంబాలు పార్టీలో చేరిక

గుండాల, జనవరి 30 (ప్రభాతవార్త) :

పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలపై ప్రజాపంథా చేస్తున్న రాజీలేని పోరాటాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన 21 కుటుంబాలు పార్టీలో చేరడం సంతోషించదగ్గ విషయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్సయ్య, రాయల చెంద్రశేఖర్, నాయిని రాజులు అన్నారు. మండల పరిధిలోని పోతిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సుమారు 21 కుటుంబాలకు చెందిన 60 మంది మంగళవారం వారు పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపంథా పార్టీ చేస్తున్న ఉద్యమాలపై ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరడం వర్గ పోరాటాలనిర్మాణ బలోపేతానికి ఉపయోగ పడుతుందని అన్నారు. అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో పేదలు మరింత పేదలుగా ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారని దీనికి కారణం పాలక ప్రభుత్వాలు పెట్టుబడిదారి వ్యవస్థను ప్రోత్సహించడమే దీనికి కారణమన్నారు. నిరుద్యోగం, అణిచివేతతో నిరుపేద, మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నా పాలక ప్రభుత్వాలు పట్టించుకోక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. మూఢనమ్మకాలు, కుల, మతాలను, ప్రాంతీయ వివక్షతను పాలకులు పెంచి పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. శ్రామిక వర్గం సంఘటితమై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వర్గ పోరాటాలు నిర్వహించాల్సిన పార్టీలు, శక్తులు, వ్యక్తులు సంఘటితం కావాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశవ్యాప్తంగా విప్లవ పార్టీలు కలిసి ఉండాల్సిన అవసరం ఉందని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సిపిఐ ఎంఎల్ ఆర్ఐ, పిసిసి సిపిఐ ఎంఎల్ పార్టీలు విలీనం అవ్వాలని నిర్ణయం జరిగిందని ఖమ్మం జిల్లా కేంద్రంలో మార్చి 3వ తేదీన భారీ బహిరంగ సభను 20 వేల మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 4, 5 తేదీలలో జాతీయ మహాసభలు 300 మంది ప్రతినిధులతో ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ విజయవంతానికి ప్రజలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు డివిజన్ కార్యదర్శి, ఈసం శంకర్, పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, వాంకుడోత్ అజజయ్, ఆవుల కిరణ్, పాయం వెంకన్న, బొర్ర వెంకన్న, ఆజాద్, యనగంటి గణేశ్, మంగయ్య, రాజు, కృష్ణ, జగన్, సింగన్న, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం

వైరా,జనవరి30,(ప్రభాతవార్త:

విద్యార్థుల సమయాన్ని సద్వినియోగం చేసుకొని చక్కగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని మాజీ జిల్లా పరిషత్ ప్రాధమిక సభ్యురాలు బొర్రా ఉమాదేవి అన్నారు. మంగళవారం ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో జరిగిన అల్పాహార కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొని విద్యార్థులకు తమ కుటుంబం ద్వారా విద్యాభివృద్ధికి ఎంతటి సహకారంనైనా అందిస్తామని తెలుపుతూ పదో తరగతి విద్యార్థులకు పనుల్లో ఎగ్జామ్ పూర్తయ్యే వరకు అయ్యే ఖర్చుకు రూ.16వేలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవ్‌కు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సమక్షంలో అందించారు. రానున్న కాలంలో ఇలాంటి

సహకారాన్ని కొనసాగించాలని అల్పాహారంకు అయ్యే ఖర్చులు అందించిన పాఠశాల టీచర్‌లు ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. వైరాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఒక రూపుదిద్దుకోవడానికి 1970-1980 దశ కాలంలో ఆనాటి గ్రామ పెద్దలు వైరా మండల పరిషత్ తొలి అధ్యక్షులు బొర్రా భద్రయ్య ముఖ్య కారకులు అని, గతంలో సర్పంచ్‌గా పనిచేసిన బొర్రా వెంకటేశ్వర్లు, పద్మావతిలు కూడా వైరాలోని ప్రాధమిక ఉన్నత పాఠశాలలో అభివృద్ధిలో అధికార యంత్రాంగాన్ని వ్యక్తిగతంగానో పాల్పంచుకొని ఉన్నారని, ఈ కుటుంబానికి చెందిన రాజశేఖర్, ఉమాదేవి కూడా ఇదే బాటలో నడవడం విద్యపై వారికి ఉన్నత అభిలాష తెలియజేసిందని ఉపాధ్యాయులు దొడ్డా వరప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ మాధవరావు, చంద్రశేఖర్, రామకృష్ణ, రఫి, నర్సింహారావు, తులసి, సీతారామారావు, భాస్కర్‌రావు, రోజా, మేరీ, నేలవేణి, కవిత, అనితాదేవి, పద్మావతి పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే సమాజాభివృద్ధికి మెట్లు: ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

కొణిజర్ల,జనవరి30,(ప్రభాతవార్త:

వైరా నియోజకవరనగ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ మండల పరిధిలో తుమ్మలపల్లి, తీగలబంజర గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పల్లెదవాఖానాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ మెరుగైన సమాజంగా అభివృద్ధి చెందడానికి ప్రజారోగ్యమే తొలి మెట్టు అని, అందుకు ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీఠ వేస్తుందని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించి ప్రతి గ్రామానికి వైద్యసేవలు అందుబాటులోకి రావాలని, పల్లె దవాఖానాలను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోసు మధు, ఎంపిడివో కె.మహాలక్ష్మి, తుమ్మలపల్లి సర్పంచ్ రేణుక, కాంగ్రేజ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సౌజన్య, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే నారాయణరావు, కాంగ్రేస్ నాయకులు కోసూరి శ్రీనివాసరావు, సూరంపల్లి రామారావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

గాంధీజికి నివాళులు అర్పించిన మున్సిపల్ కమిషనర్

మహబూబాబాద్‌నెఫ్రూసెంటర్,జనవరి30,(ప్రభాతవార్త

మహాత్మగాంధీజి వర్ధంతిని పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి మంగళవారం స్థానిక గాంధీపార్కులో గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం అహింసామార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడని, అదేమార్గంలో భారతావనికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన మహనీయుడు గాంధీజి అని కొనియాడారు. గాంధీజి చేసిన పోరాటాలు ప్రపంచాన్నంతటిని కదిలించి ఆకర్షించిందని, జాతి సమగ్రతను, ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ అనుసరించిన మార్గం అందరికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం వాసవిక్లబ్ వారు 12మంది పారిశుద్ధ్య కార్మికులకు బహుకరించిన గిఫ్ట్‌ప్యాక్‌లను, ప్రశంస పత్రాలను వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, వాసవిక్లబ్ బాధ్యులు వేమిశెట్టి కృష్ణమూర్తి, సభ్యులు, జవాన్లు శ్రీను, చిరంజీవి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేస్తే ఫలితాలు అవే వస్తాయి

మహబూబాబాద్,జనవరి30,(ప్రభాతవార్త

కష్టపడి పనిచేస్తే ఫలితాలు వాటంతట అవే వస్తాయని మండలంలోని మాధవపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ అన్నారు. మంగళవారం ఉత్తమ ఉద్యోగ అవార్డు గ్రహీత పెనుగొండ ప్రవీణ్‌కుమార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఎమ్మార్పిపిగా, ఫిజిక్స్ ఉపాధ్యాయునిగా మాస్టర్ ట్రైనర్‌గా, ఎఫ్ఎల్ఎన్ స్టేట్ ట్రైనర్‌గా భవిష్యత్తులో రాష్ట్రస్థాయి అవార్డులు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పిఆర్‌టియు అధ్యక్షుడు ఈ.రవీందర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు స్నేహలత, సుజాత, సౌభాగ్య, దుర్గయ్య, నాగరాణి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటు ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాలి

మహబూబాబాద్‌రూరల్,జనవరి30,(ప్రభాతవార్త

పట్టభద్రులైన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య అన్నారు. ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఆదేశాల మేరకు ఓటు ఎన్‌రోల్‌మెంట్ ప్రచారంలో భాగంగా మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ దాసు రాజు, ఉపాధ్యాయ బృందాన్ని కలసి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. అంతేగాకుండా ఓటు ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుటి సురేష్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు రంశెట్టి వీరేందర్, పిండ్రాల రాందాసు, శంతన్ రామరాజు, గాంధీ వీరన్న, యాకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

-డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ

భద్రాచలం ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులకు ఇంటి భోజనాన్ని మరిపించే రుచికరమైన ఆహార పదార్థాలు, మెనూ ప్రకారం పరిశుభ్రత పాటించి పిల్లలకు వడ్డించాలని, అందుకు వర్కర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. మంగళవారం ఐటీడీఏ పక్కన గల గిరిజన భవనంలో రుచికరమైన ఆహార పదార్థాల తయారీ, పరిశుభ్రతపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆమె పాల్గొని, విద్యర్థులకు కుక్, కామాటిలు, నాలుగో తరగతి సిబ్బంది, డైలీ వేజ్ వర్కర్లు, ఔట్సోర్సింగ్ వర్కర్లు కలిసి వంట చేసిన పదార్థాను ఆమె పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ.. మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో నివసించే నిరుపేదలపై ఆదివాసీ గిరిజన కుటుంబాలు, మన గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలపై, ఎంతో నమ్మకంతో పిల్లలను చేర్పిస్తారని, వారికి చదువుతోపాటు మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారం అందించే బాధ్యత మన పైన ఉన్నందున, అందుకు వర్కర్లు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి రుచికరమైన వంటకాలు వండిన తర్వాత హెచ్ఎం, వార్డెన్లు రుచిచూసిన తర్వాతనే పిల్లలకు వడ్డించాలని, ఏమాత్రం అజాగ్రత్త చేసిన పరిశుభ్రత పాటించకపోయిన, నాసిరకం వస్తువులు వాడిన, పిల్లల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉన్నందున, వారు పనిచేసే పాఠశాలల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అలాగే వంటగది, డైనింగ్ హాల్, డార్మెటరీ ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ప్రతిరోజు మేను ప్రకారం వంటకాలు తయారు చేసే విధంగా సంబంధిత ఏటీడీఓలు, అధికారుల పర్యవేక్షణ జాగ్రత్తగా చూసుకోవాలని, ముఖ్యంగా పిల్లలకు బలవర్ధకమైన ఆహారం ప్రతిరోజు అందే విధంగా చూడాలని ఆమె వర్కర్లకు సూచించారు. అనంతరం వర్కర్లు వండిన ఆహార పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ఇక్కడ తయారుచేసిన విధంగానే ప్రతి న్నిట్యూషన్‌లో తయారుచేసి అధికారుల మన్ననలు పొందాలని, అందుకు నాలుగో తరగతి సిబ్బంది కష్టపడి ప్రత్యేక శ్రద్ధతో మీ సొంత పిల్లలకు ఏ విధంగా ఆహారం ఇంట్లో తయారు చేస్తారో ఆ విధంగా మీరు పనిచేసే చోట రుచికరమైన ఆహారం తయారు చేసి పిల్లలకు వడ్డించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమణయ్య, ఇల్లందు ఏటీడిఓ రూపా దేవి, భద్రాచలం ఏటీడీఏ నరసింహారావు, మెడికల్ సిబ్బంది, హెచ్ఎంలు, హెచ్‌డబ్ల్యూఓలు, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి: సిఐటియు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

స్థానిక మంచి కంటి భవనం ఖమ్మంలో సిఐటియు టూ టౌన్ మండల మహాసభ నారపోగు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో సిఐటియు ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణం వెంకటేశ్వరావు పాల్గొని, మాట్లాడుతూ.. సార్వత్రిక సమ్మెను, గ్రామీణ బందును ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని కోరారు. టూ టౌన్ మండల కన్వీనర్‌గా నారపోగు నాగేశ్వరరావు, 17 మందితో కన్వినింగ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.విక్రమ్, పి.రమ్య, జె.ఉపేందర్, జిల్లా నాయకులు నర్ర రమేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

అతివేగం, ఓవర్‌టేక్ చేయడం మానుకోవాలి

భూపాలపల్లి రూరల్, జనవరి 30 ప్రభాతవార్తః

లారీ డ్రైవర్లు అతివేగంగా వెళ్లడం, ఓవర్‌టేక్ చేయడం వంటివి మానుకోవాలని భూపాలపల్లి డీఎస్పీ రాములు అన్నారు.మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో లారీ డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణకై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా లారీలను నడిపిప్రమాదాలకు కారకులు కావద్దన్నారు. తమ వెనుక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారనే విషయాన్ని ఆలోచన చేయాలన్నారు. అలాగే, ప్రతీ ఒక్కరు తప్పక లైసెన్సులు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రావణ్‌కుమార్, సంధ్యారాణితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యకు అధిక నిధులు కేటాయించాలి -టీపీటీఎఫ్

భద్రాచలంకైం, ప్రభాతవార్త ::

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు గత కొన్ని సంవత్సరాలుగా సరిపడా నిధులు కేటాయింపులు చేయడం లేదని, పైగా ప్రతి సంవత్సరం కేటాయింపులు తగ్గిస్తున్నారని ప్రసుతత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం 2.5 శాతం రాష్ట్ర ప్రభుత్వం 6.57 శాతం మాత్రమే నిధులు కేటాయించిందని, విద్యను ఒక ప్రాధాన్యత లేని రంగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిగణిస్తున్నాయని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర, జిల్లా నాయకులు మునిగడప రామాచారి, బుటారి రాజులు తెలిపారు. ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఖమ్మంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ద్వితీయ విద్యావైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ భద్రాచలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులను కలుసుకుని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాయకులు మునిగడప రామాచారి, బుటారి రాజులు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో 26076 పాఠశాలలు ఉండగా, 6678 సింగిల్ టీచర్ బడులు, ఏడు వేల బడులలో ఐదు తరగతులకు గాను ఒకటే గది ఉన్నదని, ఉపాధ్యాయులు సరిపడా లేక పర్యవేక్షణ అధికారులు లేక విద్యారంగం నష్టపోతున్నదని, రాష్ట్రంలో ఉన్న 70లక్షల మంది బాల బాలికలకు రాజ్యాంగం ప్రకారం ఎలాంటి వివక్షతకు తావు లేకుండా సమానమైన, నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఆరంభ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రముఖ ప్రొఫెసర్లు, ప్రభుత్వ ప్రముఖులు, తదితరులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని మునిగడప రామాచారి, బుటారి రాజులు కోరారు.

కళాకారులందరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

కళాకారులందరిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కళాకారులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభిమాన కళాకారులందరూ గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపుమేరకు ఖమ్మం పది నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసిన కళాకారులు, కవులు, గాయకులు, రచయితలు అందరూ గత ప్రభుత్వం కళాకారులను విభజించి కళాకారులను వంశించి వారికి అనుకూలంగా ఉన్న కొంత మందిని మాత్రమే సారథులుగా తీసుకొని మిగతా వారికి అన్యాయం చేసిన విధానాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ తరపున కళారూపాలు ప్రదర్శించి ప్రభుత్వం చేపట్టబోయే పథకాలను ప్రజలకు వివరించడంలో తమ ఆటపాట ద్వారా ప్రజానీకానికి తెలియ చేయడానికి సాంస్కృతిక బృందం ఏర్పాటు చేయాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగాన్ని స్థానిక ఎస్సార్ కన్వెన్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగంలో పనిచేయడానికి కళాకారులు అందరికి అవకాశం ఉంటుందని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టబోయే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు నంద్యాల నాగేశ్వరరావు, అధ్యక్షులు గుడిపల్లి పుల్లారావు, ప్రధాన కార్యదర్శి అరెంపుల సతీష్, కోశాధికారి పెద్దపాక విజయ్, మహిళ అధ్యక్షురాలు పత్తిపాటి లక్ష్మీకాంతం, సహాయ కార్యదర్శి కాలంగి లలిత, ప్రచార కార్యదర్శి భూక్య రమేష్, ఉపాధ్యక్షులు ఎస్‌కె.ఫక్రుద్దీన్, చేకూరి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పాగి దీపు, గురవయ్య, నరేష్, లక్ష్మణ్, శాంతి, భవాని, శంకర్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

పంచాయితీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

భూపాలపల్లి రూరల్, జనవరి 30 ప్రభాతవార్తః

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో పంచాయితీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి మంగళవారం ఆవిష్కరించారు. ఉద్యోగులంతా కలిసికట్టుగా ఉంటూ ప్రజలకు అందిస్తున్న సేవలను ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ శోభ, జెడ్పీ సీఈవో శోభారాణి, పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బి. విజయపాల్‌రెడ్డి, రామక రవిందర్, ఇర్ఫాన్, నేతాజీ, మార్క శ్రీధర్, రాజ్‌కుమార్, శ్యామ్ సుందర్, దేవేందర్, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

కాసరబాద కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం,జనవరి30,ప్రభాతవార్త.

మండలపరిధిలోని మొండికుంట గ్రామానికిచెందిన కాసరబాద శాంతమ్మ(88)సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం ఉదయం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య ముత్తినేని శ్రీనివాసరావు కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలసి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి.మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు.

పలువురి పరామర్శ :మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్ సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొల్లోజు అయోధ్య జిల్లా కార్యవర్గసభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి కమటం వెంకటేశ్వరరావు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ కాసరబాద శాంతమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

అభాగ్యురాలికి అండగా నిలిచిన జయశంకర్ ఫౌండేషన్

భూపాలపల్లి రూరల్, జనవరి 30 ప్రభాతవార్తః

భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని సెగ్గంపల్లికి చెందిన జనగాం గౌరీశ అనారోగ్యంతో బాధపడుతుండగా జయశంకర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. వారి అనారోగ్య, ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని చలించిపోయి జయశంకర్ ఫౌండేషన్ అధ్యక్షులు అయిలి మారుతి రూ. 2500 ఆర్థిక సహాయం25 కేజీల బియ్యాన్ని అందించి మానవతాను చాటుకున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించేలా కూడా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.